జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 142 విశాఖపట్నం | బుధవారం 25 జనవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00

## జీవో నెంబరు 1పై ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వు..




అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: జీవో నెంబరు1 పై హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. తీర్పును న్యాయస్థానం రిజర్వు చేసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వాదనలు కొనసాగాయి. సీపీఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ..నిన్నటి వరకు జీవో నెంబరు 1ని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. జీవో నెంబరు 1పై కాంగ్రెస్, తెదేపా, భాజపా నుంచి కూడా పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో ముగ్గురు పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ప్రతిపక్షాల గొంత నొక్కేందుకే ప్రభుత్వం జీవో నెంబరు 1 తెచ్చిందని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం తరపున ఏజీ వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది



## పొత్తులపై పవన్ కళ్యాణ్ క్లారిటీ..

కొండగట్టు, ప్రజాపాలన ప్రతినిధి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్న పర్యటనలో ఉన్నారు. తన ఎన్నికల ప్రచార రథానికి పూజ చేయించారు. ఈసందర్భంగా జనసేనాని పొత్తులపై క్లారిటీ ఇచ్చారు. పొత్తులపై పవన్ మూడు ఆప్షన్లు చెప్పారు. అప్షన్ 1 బీజేపీతో ఉన్నాం.. ఉంటామన్నారు. ఆప్షన్ 2 బీజేపీ కాదంటే ఒంటరిగా వెళ్తామన్నారు. ఆప్షన్ 3 కొత్త పొత్తులకు కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఎన్నికలకు వారం ముందే పొత్తులపై స్పష్టత ఉంటుందన్నారు.

## ఈ నెల 30న అఖిలపక్ష సమావేశం..

### పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌పై డిస్కషన్..!



న్యూఢిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి: ఈ నెల 30న ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరగనుందని విశ్వసనీయ సమాచారం. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అన్ని పార్టీలతో ఈ నెల 30న సమావేశం కావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు అన్ని పార్టీలకు ఆహ్వానం పంపనుందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, ఈ సమావేశాల సందర్భంగా ఉభయసభల్లో ప్రవేశపెట్టబోయే బిల్లులు, చేయబోయే చట్టాలు తదితర అంశాలపై ఆల్‌పార్టీ మీట్‌లో చర్చించే అవకాశం ఉన్నది. కాగా, పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 ప్రారంభమై ఏప్రిల్ 6న ముగియనున్నాయి. అయితే, ఈ తేదీల మధ్య ఏకధాటిగా కాకుండా రెండు విడతల్లో బడ్జెట్ సెషన్ కొనసాగనుంది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత, మార్చి 6 నుంచి ఏప్రిల్ 6 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.


## దిగ్విజయ్ వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదు : రాహుల్ గాంధీ



,శ్రీనగర్ ప్రజాపాలన ప్రతినిధి: : కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సర్జికల్ స్ట్రైక్స్ వ్యాఖ్యలపై మంగళవారం రాహుల్ గాంధీ స్పందించారు. దిగ్విజయ్ సింగ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. జమ్ములో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ.. దిగ్విజయ్ వ్యాఖ్యలతో తాను, పార్టీ ఏకీభవించడం లేదని అన్నారు. సాయుధ బలగాలు ఎలాంటి రుజువులు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అవి ఆయన వ్యక్తిగత వ్యాఖ్యలని, వాటితో పార్టీకి సంబంధం లేదని అన్నారు. పార్టీ అభిప్రాయాలు చర్చల నుండే వెలువడుతాయని, మన భద్రతాదళాల సామర్థ్యం తనకు తెలుసునని అన్నారు. వారు ఎలాంటి రుజువులు చూపించాల్సిన అవసరం లేదని రాహుల్‌గాంధీ వెల్లడించారు. జమ్ముకాశ్మీర్‌లో కొనసాగుతున్న భారత్ జోడోయాత్రలో సోమవారం దిగ్విజయ్ సింగ్ పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సర్జికల్ స్ట్రైక్స్ గురించి బిజెపి పదేపదే ప్రస్తావిస్తోందని, అబద్ధాలతో పాలన సాగిస్తోందని మండిపడ్డారు. చాలామందిని చంపామని చెబుతుంది కానీ రుజువులు మాత్రం ఇప్పటివరకు చూపించలేకపోయిందని దిగ్విజయ్ సింగ్ అన్నారు.

## కేరళలో నోరో వైరస్ కలకలం..

### 19 మంది విద్యార్థులకు పాజిటివ్..!



కేరళ ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో నోరో వైరస్ కలకలం సృష్టించింది. ఎర్నాకులం జిల్లాలోని కక్కనాడ్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులకు నోరో వైరస్ సోకింది. పాఠశాలలో 1, 2వ తరగతి చదువుతున్న సుమారు 62 మంది విద్యార్థుల్లో వాంతులు, డయేరియా లక్షణాలు బయటపడ్డాయి. నోరో వైరస్ అనుమానంతో వారందరి నమూనాలను ల్యాబ్‌కు పంపగా.. అందులో 19 మందికి పాజిటివ్‌గా తేలింది. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు కూడా వైరస్ సోకి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. మరోవైపు పాజిటివ్ తేలిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని.. భయపడాల్సిన అవసరం లేదని వైద్య వర్గాలు వెల్లడించాయి. పాఠశాలలోని మిగిలిన విద్యార్థులంతా పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.

నోరో వైరస్ గురించి..

నోరో వైరస్‌ను స్టమక్ ఫ్లూ, స్టమక్ బగ్ అని కూడా పిలుస్తారు. దీనికి వేగంగా వ్యాప్తి చెందే లక్షణం ఉంది. ఇది అన్ని వయస్సుల వారికి సోకుతుంది. కలుషితమైన ఆహారం, నీరు, ఉపరితలాల కారణంగా మన శరీరంలోకి ప్రవేశిస్తుంది. వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, వికారం, జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు ఈ వైరస్ ప్రధాన లక్షణాలు. ఈ వైరస్ సోకిన 12 నుంచి 48 గంటల తర్వాత దాని లక్షణాలు బయటపడతాయి. వైరస్ బారినపడిన వ్యక్తుల మలం, వాంతిలో దీని ఆనవాలు కనిపిస్తాయి. నోరో వైరస్ బారిన పడిన వ్యక్తులు వాడిన పాత్రలు, ఆహారం పంచుకోవడం వల్ల వైరస్ ఒకరి నుంచి ఒకరికి సోకుతుంది.

## దేశంలో సరికొత్త మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్.. రూపొందించిన ఐఐటీ మద్రాస్.. ప్రారంభించిన కేంద్ర మంత్రులు



మద్రాస్ ప్రజాపాలన ప్రతినిధి: మనం వాడుతున్న మొబైల్ మనదే అయినా అందులో ఉండే సాఫ్ట్‌వేర్ అంతా విదేశాలతే. దీంతో దేశంలో టెక్నాలజీ మరింతగా పెరిగిపోతోంది. ముఖ్యంగా మొబైల్ రంగంలో కొత్త కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువస్తున్నారు. అయితే ఇప్పుడు సెల్ ఫోన్లలో వాడే ఆపరేటింగ్ సిస్టమ్‌ను స్వదేశీ పరిజ్ఞానంతో ఐఐటీ మద్రాస్ తయారు చేసింది. దీనికి భారత్ ఓఎస్ గా భారోస్ అనే పేరుతో ఆవిష్కరించారు. అయితే ఇప్పుడే ఇది మన మొబైల్ ఫోన్లలోకి రాదు. కానీ ప్రస్తుతం ఎంపిక చేసిన కంపెనీలు మాత్రమే దీన్ని వినియోగిస్తున్నాయి. ఆ తర్వాత అన్ని కంపెనీలకు అందుబాటులోకి రానుంది. దేశంలో సరికొత్త మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ ఐఐటీ మద్రాస్ రూపొందించిన భారోస్ ను కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లు పరీక్షించారు. వీడియో కాల్ ద్వారా ఆపరేటింగ్ సిస్టమ్ పనితీరు పరిశీలించారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆపరేటింగ్ సిస్టమ్‌లు– ఆండ్రాయిడ్, ఐఓఎస్ లాగానే ఈ ఆపరేటింగ్ సిస్థం ఉంటుంది. భారతదేశం త్వరలో స్వదేశీ 'ఆపరేటింగ్ సిస్టమ్'ను కలిగిన BharOSను విడుదల చేశారు. ఐఐటీ మద్రాస్‌లో అభివృద్ధి చేసిన భారతీయ ఆపరేటింగ్ సిస్టమ్ BharOS కోసం ఈ రోజు జరిగిన పరీక్షల్లో విజయవంతమైంది.

## లోకేష్ పాదయాత్రకు 14 షరతులతో పోలీసుల అనుమతి..



చిత్తూరు: ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. లోకేష్ యువగళం పాదయాత్రకు షరతులతో కూడిన అనుమతిని ఇచ్చారు పోలీసులు. బహిరంగ సభల సమయాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. రోడ్లపై ఎలాంటి సమావేశాలు నిర్వహించకూడదని పేర్కొన్నారు. డ్యూటీలో ఉన్న పోలీసులు ఎప్పటికప్పుడు ఇచ్చే ఆదేశాలను పాటించాలని.. భద్రతల నిర్వహణలో, ట్రాఫిక్ నియంత్రణలో సహకరించాలన్నారు. ఇదిలా ఉంటే పోలీసుల అనుమతిపై తెలుగు దేశం నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.పోలీసులు విధించిన ఆంక్షలు పాదయాత్రలో పాటించలేమని ఇలాంటి షరతులతో కూడిన అనుమతి తమకు వద్దని కొందరు టీడీపీ నేతలు అన్నట్లుగా తెలుస్తోంది. పాదయాత్రకు టీడీపీ దరఖాస్తు చేసుకున్న విషయం, నిబంధనలకు లోబడి ఎలాంటి షరతులతో అనుమతి ఇచ్చామనే దానిపై పోలీస్ అధికారులు ప్రెస్‌నోట్‌ను రిలీజ్ చేశారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం

అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని

(Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP : 88869 11944

TS : 76600 27678, 88860 90484

# జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరు

## స్పందన లేని రెవెన్యూ ,విజిలెన్స్ శాఖలు

## నెలకు వేల టన్నులు విదేశాలకు పేదల బియ్యం ఎగుమతి

## ప్రజాప్రతినిధుల అండతోనే సాగుతున్న దందా



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: పేద ప్రజలకు బలహీన వర్గాలకు అందాల్సిన రేషన్ బియ్యం ( పిడిఎఫ్ బియ్యం) అక్రమ రవాణా జోరుగా జిల్లాలో సాగుతోంది. ఈ దందా ప్రజాప్రతినిధులు అధికారుల అండతో నే జరుగుతుంది. అనేది బహిరంగ రహస్యమే పిడిఎఫ్ వ్యవస్థలో ఎన్ని ఆధునిక నియంత్రణ చర్యలు తీసుకుంటున్నప్పటికీ రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆగడం లేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి నెల నెల వేల టన్నుల రేషన్ బియ్యం విదేశాలకు అక్రమంగా రవాణా అక్రమార్కులకు కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్నాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణా లో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు, వీఆర్వో నుంచి జిల్లా కలెక్టర్ వరకు విజిలెన్స్ శాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు సైతం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు. ఎందుకు అధికార పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాత్ర ఉండడంతో అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారు అని విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ దందా కు ఆలమూరు, మండపేట , మోదుకూరు, నర్సిపూడి, కోరుకొండ, గొల్లప్రోలు, రామచంద్రపురం, రావులపాలెం, కడియం, గోకవరం, దేవరపల్లి, నల్లజర్ల, కొవ్వూరు, రాజమండ్రి రూరల్ కేంద్రాలుగా ఉంటున్నాయి. ఈ కేంద్రాలకు సైకిల్ఫ్ మీద, ఆటోల వ్యాన్లో మీద రేషన్ డిపోల వద్దకు, రేషన్ బియ్యం అందుకనే లబ్ధిదారులు నుంచి కేజీ 14 రూపాయలకు కొనుగోలు చేస్తుంటారు. ఇలా సేకరించిన రేషన్ బియ్యాన్ని పై మండల కేంద్రంలోని రైస్ మిల్లులకు, మధ్య దళారులకు కిలో 18 రూపాయల నుంచి 20 రూపాయలకు అందిస్తుంటారు. ఇలా సేకరించిన బియ్యం ద్వారా ఆటోల ద్వారా పెద్ద ఎత్తున రైసుమిల్లు కు తరలించి అక్కడ కిలో 25 రూపాయలకు రైస్ మిల్లు యజమానులు కొనుగోలు చేస్తుంటారు. ఇదంతా బహిరంగంగానే రాత్రి పగలు తేడా లేకుండా ప్రణాళికాబద్ధంగా సాగుతుంటుంది. ఈ దందా వ్యవహారం స్థానిక విఆర్వో నుంచి మండల సప్లై అధికారులు వరకు తెలిసినప్పటికీ ఆయా ప్రాంతాల్లోని అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల జోక్యం ఉండడంతో రేషన్ బియ్యం దందా ఆరు లారీలు, 3 రైస్ మిల్లుల లాగా యదేచ్ఛగా కొనసాగుతుంది. ఇటీవల ఈ దందా వ్యవహారంలో రాష్ట్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఇంటింటికి బియ్యం పథకం అందిస్తున్న యండి యు ఏజెంట్లు ప్రత్యక్షంగా పాల్గొంటూ బియ్యం బదులు వారే లబ్ధిదారులకు నగదును అందజేస్తూ బియ్యాన్ని అక్రమ రవాణాకు తెర తీస్తున్నారు. జిల్లా లోనే కాక జిల్లా ఇతర ప్రాంతాల అయిన గుంటూరు, ప్రకాశం, అనంతపురం, మాచర్ల, శ్రీకాకుళం, ఒరిస్సా ,చతిస్గడ్ రాష్ట్రం నుంచి వేల టన్నుల రేషన్ బియ్యం జిల్లాలోని రైస్ మిల్లులకు అక్రమ రవాణా జరుగుతుంది. ఇలా సేకరించిన బియ్యం కాకినాడ ఓడరేవు కు పెద్ద ఎత్తున చేరి అక్కడ నుంచి షిప్ ల నుంచి దక్షిణాఫ్రికా, సౌదీ అరేబియా, జపాన్ , శ్రీలంక, ఇండోనేషియా వంటి దేశాలకు రవాణా జరుగుతుంది. గతంలో పెద్ద ఎత్తున జరిగే రేషన్ మాఫియా లో కొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష, పరోక్ష లోపాయికారీ సంబంధాలు కలిగిఉండటం వలన రాష్ట్ర, జిల్లాస్థాయి ఉన్నతాధికారులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పడ్డారు . రాష్ట్రంలో అడపాదడపా పట్టుబడే రేషన్ బియ్యం వాహనాలు ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెందినవారివి గా, వ్యాపార ,వర్గ విభేదాలతో ముందస్తు సమాచారంతో పట్టు పట్టడం గమనార్హం. ఏమైనా రాష్ట్రంలో రేషన్ బియ్యం మాఫియా యథేచ్ఛగా జరుగుతుండడం వెనుక అధికార, ప్రతిపక్ష పార్టీల, అధికారుల అండ ఉండడం అన్నంది వాస్తవం. రేషన్ బియ్యం మాఫియాను నియంత్రించాలంటే రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## శేకూరు జి.ప.ఉ.పాఠశాల నందు ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం






శేకూరు (చేబ్రోలు):ః నేటి బాలికలే ,రేపటి ప్రగతి రథ చక్రాలనీ ఇన్ చార్జీ ప్రధానోపాధ్యాయులు బత్తుల ముత్యాల రావు అన్నారు.స్ధానిక జి.ప.ఉన్నత పాఠశాల శేకూరు లో జరిగిన జాతీయ బాలికా దినోత్సవ వేడుకల సమావేశం నకు బత్తుల ముత్యాల రావు అధ్యక్షత వహించారు.ఈ సమావేశం లో జి.సి.డి.ఓ ప్రాజెక్టు సూపర్వైజర్ శ్రీమతి నాగ మణి మాట్లాడుతూ బాలికలు రక్తహీనత లేకుండ, మంచి విధ్య,ఆరోగ్య కరమైన జీవితం గడపాలనీ కోరారు.ఎపిటిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు మాట్లాడుతూ నేడు బాలికలు అన్నిరంగంలో ముందుంటుంన్నారనీ,ఇంకా ముందకు రావాలనీ పిలుపునిచ్చారు. సీనియర్ ఎల్.ఎఫ్. ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీ నివాస రావు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పాత్రను,ఆవశ్యకత ను వివరించారు.ఉపాధ్యాయులు నరేంద్ర మాట్లాడుతూ బాలికా విద్యకై ప్రభుత్వ వెచ్చించిన ఖర్చులను, పథకాలను వివరించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఈసూఫ్ ఖాన్, పి.శివ కోటేశ్వరరావు సత్యకాంత్ బాబ్జీ, వసంత లక్ష్మీ, కల్యాణి, మేకల సుబ్బారావు, రాధ ,వి.వి.డి కిషోర్, జయసుధ ,అంగన్ వాడి టీచర్స్,ఆయాలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిద అంశాలో ప్రతిభ చూపిన విద్యార్థులు గరికాధాత్రి(3),బుర్ర రిక్తిక(4),క్రోసూరు దీక్షిత(5),మోర్ల దేవి ప్రియ,(6), జంపాని జయశ్రీ, మన్నెం అక్షయ,(7 ) మంచాల అహల్య, చింతాబత్తిని భరణి(8), వసంత లక్ష్మీ,కాసుల ఈశ్వరి(9),స్వాతి,ప్రసన్న( 10) విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసారు.

## శ్రీగౌతమిలో జాతీయ బాలికల దినోత్సవం



నరసాపురం, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక రాయపేటలోని శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, డాక్టర్ రమేష్ లు పాల్గొని బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చినిమిల్లి దుర్గాప్రసాద్, డైరెక్టర్ చినిమిల్లి శ్రీదేవి, సూపరింటెండెంట్ ఎండి గఫ్ఫార్ ఖాన్, పాఠశాల ప్రిన్సిపాల్ రామచంద్ర రావు, ప్రధానోపాధ్యాయులు టి. లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు కె.ఎల్. యూనివర్సిటీ జాతీయ పరీక్ష




చీరాల, జనవరి 24, ప్రజాపాలన : కె.ఎల్.యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్ లలో, 2023-2024 విద్యా సంవత్సరానికి, సంబంధించిన ఇంజనీరింగ్, పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకై, జాతీయ స్థాయిలో ప్రతిభా పరీక్షను నిర్వహించ నున్నట్లు, అడ్మిని స్ట్రేషన్ విభాగ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు వెల్లడించారు. డిసెంబరు 22 నుంచి 26వ తేదీవరకు,జరిగిన మొదటి దశ పరీక్షకు దేశ వ్యాప్తంగా, 75వేలమంది హాజరయ్యారని, రెండవ దశ ఫిబ్రవరి 3, 4, 5, 6తేదీలలో నిర్వహించనున్న పరీక్షకు, లక్షమందికి పైగా దరఖాస్తు చేసుకున్నా రని, డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు వెల్లడించా రు. చీరాలలోని "శ్రీమేధావి జూనియర్ కళాశాల" ఆవరణలో, మంగళవారం విద్యార్థుల కొరకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు.ప్రతిభా పరీక్షలలో ప్రతిభ కనబరిచిన వారికి, 100 కోట్ల రూపాయల మేరకు, మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేయనున్నట్లు డైరెక్టర్ వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన, మౌలిక వసతులు కల్పిస్తున్నామని, విద్యలో నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు, వందశాతం క్యాంపస్ ప్లేస్మెంట్ కోసం, ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులకు, వారి ప్రతిభ ఆధారంగా, బహుమతులను ఇచ్చి ప్రోత్సహించారు. కార్యక్రమంలో "శ్రీమేధావి జూనియర్ కళాశాల" డైరెక్టర్ మాదాల వెంకట దుర్గా కుమార్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి సత్యన్నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ షేక్ అహ్మద్, అకడమిక్ ఇన్చార్జ్ చేబ్రోలు అవినాష్, యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక జోనల్ హెడ్ బి. శివరామ కృష్ణ, మేనేజర్లు ఆంజనేయ ప్రసాద్, మస్తాన్ వలీ, కళ్యాణ్, లెక్చ రర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలికలు రేపటి సమాజ రూపకర్తలు: శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి. డాక్టర్ తాడివలస దేవరాజు



చీరాల, జనవరి 24, ప్రజాపాలన : నేటి బాలికలు రేపటి సమాజ రూపకర్తలు అని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి.డాక్టర్ తాడివలస దేవ రాజుఅన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా, పేరాలలో ఆంధ్ర రత్న మున్సిపాలిటీ హైస్కూల్ నందు ప్రధాన ఉపాధ్యాయుడు బేతాళ సాల్మన్ అధ్యక్షతన, డిబేట్ కాంపిటేషన్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి,పేరాల హైస్కూల్ పేరెంట్ కమిటీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ తాడివలస దేవ రాజు, మునీర్ ఖాన్ పాల్గొన్నారు. హెచ్ఎం సల్మాన్ మాట్లాడుతూ, సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పించేందుకు పోటీలు నిర్వహించామని మరియు ఈ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.తాడివలస దేవరాజు మాట్లాడుతూ, నేటి బాలికలు రేపటి సమాజ రూపకర్తలు అని, ప్రతి విద్యార్థి బాగా చదువుకొని, తల్లిదండ్రులకు గురువులకు మంచిపేరు తెచ్చేవిధంగా చదువుకోవాలని,బాల్య వివాహాలు, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, సమాజ గౌరవం వంటి సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.మహిళ పోలీస్లు శిరీష, సరిత లు మాట్లాడుతూ, స్కూల్లో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేశామని, మీకు ఏదైనా సమస్య ఉంటే కంప్లైంట్ రాసి ఆ బాక్స్లో వేయాలని, వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులు శిరీష, హరిత, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ మాస్టర్ భానుచంద్రమూర్తి, ఉపాధ్యాయులు రాజేం ద్ర ప్రసాద్, గాంధీ, కృష్ణ మోహన్, చంద్రశేఖర్, కుమార్, శ్రీను, సుశీల, మాధవి, ప్రసన్న, బషీర్ ,రేవతి ,జ్యోతి, ఉపాధ్యాయ ఇతర సిబ్బం ది పాల్గొన్నారు.

## మహాశివరాత్రి నాడు కోటప్పకొండ తిరుణాల రాష్ట్ర పండుగ హెూదాలో వైభవంగా నిర్వహించాలి

పల్నాడు జిల్లా. నరసరావుపేట .జనవరి 24 (ప్రజా పాలన ప్రతినిధి. )మహా శివరాత్రి వేడుకలను కోటప్పకొండ తిరునాళ్ళ తరహాలో రాష్ట్ర పండుగ హెూదాలో వైభవంగా నిర్వహించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. మంగళ వారం కోటప్పకొండ పుణ్యక్షేత్రం లో జిల్లా అధికారులతో నరసరావు పేట నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డిలు మహా శివ రాత్రి వేడుకల నిర్వహణ పై 2 వ సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత త్రికోటేశ్వర స్వామీ వారిని దర్శించు కునేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్, శాసన సభ్యులను ఆలయ ఇ.ఓ వేమూరి గోపి సాదర స్వాగతం పలికారు. పూజల అనంతరం అతిధులను స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా వేడుకలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రహదారి ప్రయాణం సక్రమంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అక్కడి పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. పండుగకు ముందే జాతీయ రహదారులు, అంతర్గత రహదారులను వెంటనే బాగుచేయాలని సూచించారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. సమావేశంలో పల్నాడు జిల్లా ఎస్.పి. రవిశంకర రెడ్డి ట్రాఫిక్ నిబంధలను ప్రకారం వాహనాలు వచ్చి వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు. నరసరావు పేట నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో మహా శివరాత్రి టకోటప్ప కొండ తిరునాళ్ళ ఊ వేడుకలు, ప్రభలు ఊరేగింపు జరిగేలా చూడాలని తెలిపారు.సమావేశంలో పాల్నాడు జిల్లా అభివృద్ధి కమిటి చైర్మన్ చుక్కపల్లి రమేష్ ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల తైక్వాండో క్లబ్ విద్యార్థులకు పతకాల పంట



చీరాల, జనవరి 24, ప్రజాపాలన : చీరాల తైక్వాండో క్లబ్ విద్యార్థులు, నిర్వాహకులు సైతం మెచ్చుకునేలా, వీరోచిత మైన విన్యాసాలతో, విశేష ప్రతిభ కనబరిచి, పతకాల పంట పండించారు. ప్రకాశం జిల్లా కందుకూరులోని, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ నందు జరిగిన,13వ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ 2023 పోటీలను, రాష్ట్ర తైక్వాండో కోశాధికారి, ప్రకాశం జిల్లా తైక్వాండో సెక్రటరీ అబ్దుల్ సలాం పర్యవేక్షణలో, కందుకూరు తైక్వాండో కోచ్ అఖిల్ సారధ్యంలో పోటీలను నిర్వహించగా, చీరాల తై క్వాండో క్లబ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి, పలు బంగారు పతకాలు సాధించారు. బంగారు పతకములు గెలుపొందిన విద్యార్థులు, ఈనెల 29,30 అండ్ 31 తేదీలలో అనకా పల్లి నందు జరుగు, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనుటకు, అర్హత సాధించి తమ సత్తా చాటారు. విశేష ప్రతిభ కనబరిచి, సత్తా చాటి పతకాలు గెలిచిన, చీరాల తైక్వాండో క్లబ్ విద్యార్థులు 19 మందిని, నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. వారందరూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించేలా, మరింత మెరుగైన శిక్షణ ఇవ్వాలని, కోచ్ లు సయ్యద్ సలావుద్దీన్, వెంకట ప్రసాద్, ప్రశాంత్ లను కోరారు. జిల్లా స్థాయిలో పతకములను గెలిచిన విద్యార్థులను, అబ్దుల్ సలాం అభినందించారు.

## లోకేష్ పాదయాత్రతో రాక్షస సంహారం

**పొత్తులు ఉన్నా.. లేకున్నా.. అసెంబ్లీ బరిలో నేనే...**

**యువనేత లోకేష్ పాదయాత్ర విజయవంతం అవ్వాలని పూజలు**

**రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ**

ప్రజా పాలన జనవరి 24 గోకవరం, :టీడీపీ యువనేత లోకేష్ పాదయాత్రతో రాక్షస సంహారం జరుగుతుందని, ప్రజల కష్టాలు తొలగిపోతాయని, ప్రశాంతమైన రాష్ట్రాన్ని ప్రజలు చూస్తారనిరాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం గోకవరం మండలం తంటికొండ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.101 కొబ్బరికాయలు కొట్టి గోవింద నామం జపించారు..800 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు..తంటికొండ టీడీపీ నాయకుడు బదిరెడ్డి అచ్చన్న దొర ఈ ఏర్పాట్లు అన్ని చేయడం జరిగింది. అనంతరం జ్యోతుల నెహ్రూ మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు.. లోకేష్ పాదయాత్ర విజయవంతం అవుతుందని అన్నారు.ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు కల్పించిన ఆగదని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని, లోకేష్ పాదయాత్ర ద్వారా రాక్షస సంహారం జరిగి ప్రజలకు ప్రశాంతమైన రాష్టాన్ని చూస్తారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయాన్ని నమోదు చేస్తుందని అన్నారు. అలాగే టీడీపీ పార్టీ ప్రజల కోసం ఎప్పుడు కృషి చేస్తుందని, ప్రజల బాగు కోసం పొత్తులు పెట్టుకోవడంలో తప్పులేదు అన్నారు. పొత్తులు ఉన్నా, లేకున్నా జగ్గంపేట నియోజకవర్గ అసెంబ్లీ బరిలో నేనే పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. కోట్లాది రూపాయల అవినీతి జరుగుతుందని, త్వరలో అన్ని విషయాలు తెర మీదకు వస్తాయని చెప్పారు.. వచ్చే2ఎన్నికల్లో ఇప్పుడు ఉన్న వారు మాత్రమే బరిలో ఉంటారని, కొత్త వారికి అంత సీన్ లేదని చెప్పారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంగరౌతు రామకృష్ణ, ఉంగరాల రాము నారా ప్రసాద్ సత్యం పెద్దబ్బులు బదిరెడ్డి బాబీ, బదిరెడ్డి అచ్చన్న దొర, , పోసిన ప్రసాద్, గుండా శివ ప్రసాద్, భరత్ బాబు, పాలూరి బోసుబాబు, మండిగ గంగాధర్, మిండి నరేంద్ర, ఉంగరాల గణేష్, నలమహారాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## సబ్బెళ్ళ కృష్ణారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన శహపురం గ్రామ వైఎస్ఆర్సీపీ యూత్ సభ్యులు



రామవరం గ్రామంలో అనపర్తి మార్కెట్ చైర్మన్ గా నియమితులు అయిన సబ్బెళ్ళ కృష్ణారెడ్డి గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పెదపూడి మండలం శహపురం గ్రామ వైఎస్ఆర్సీపీ యూత్ సభ్యులు.పార్టీ ఆవిర్భావం నుండి ఎప్పుడు కృష్ణా రెడ్డి గారు మాకు తోడుగా ఉన్నారని ,ఆయనకు ఈ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు కృతజ్ఞతలు తెలిపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో శహపురం సచివాలయం కన్వీనర్ వాసంశెట్టి రాజు,వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా గ్రామ కన్వినర్ వాసంసశెట్టి పవన్ కుమార్, రాయుడు మురళీకృష్ణ, బైవరపు రమేష్,సానెడ్డి శివయ్య, పితాని హరికృష్ణ, రాయుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గడపగడపకు: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) :సమస్యలు లేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం యనమదుర్రు గ్రామంలో మంగళవారం నాలుగవరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల అమలు తీరును ఆరా తీసారు. గత మూడున్నర ఏళ్ల పాలనలో ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరిగిన మేలును వివరించారు. ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అక్కడిక క్కడే పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్ర ద్వారా 3 వేల 568 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని అమ్మఒడి, రైతులు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, ఫీజు రీయంబర్స్మెంట్, జగనన్న విద్యాదీవెన, ఆటో డ్రైవర్లకు, నాయి బ్రాహ్మణులు, రజకులకు ఏడాదికి 10 వేలు చొప్పున అందిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి సంక్షేమంలో తన తండ్రికంటే రెండు అడుగులు ముందుకేసారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహరావు ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తాసిల్దార్ వై రవికుమార్, సర్పంచ్ బోరాబత్తుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, జేఈలు నరసయ్య, శశి కుమార్, శ్రీనివాస్, కనకారావు, నాగిడి నారాయణస్వామి, శ్రీనివాస్, కోళ్ల బాలకృష్ణ, చందు నాని, నాయకులు కోటా ఏసురత్నం, బద్దా శాంతారావు, కాటూరి ఎస్సై, ఎడ్లపల్లి లక్ష్మణ స్వామి, తులా రాంబాబు, దేవభక్తుల దుర్గ, చిన్నమిల్లి నాగన్న,కొట్టి కుటుంబరావు, తోట నాగు, కొప్పర్తి సత్యనారాయణ, నామన మహేష్, కోమటి రాంబాబు పాల్గొన్నారు.

## రసాయన ఇథనాల్ పరిశ్రమ గ్రామాల మధ్య వద్దు నియోజవర్గ ఇన్చార్జ్ శవ గణేష్

ప్రజాపాలన న్యూస్ జనవరి 24 గోకవరం: మండలంలోని గుమ్మళ్ల దొడ్డి గ్రామంలో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమపై జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరోతి శివ గణేష్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండల పరిధిలో గుమ్మళ్ళ దొడ్డి గ్రామంలో ఎం.ఎస్ అస్సాగో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్మించ తలపెట్టిన



ఇథనాల్(ఈథైల్ ఆల్కహాల్) పరిశ్రమకు సంబంధించి మెంబర్ సెక్రటరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు మంజూరు చేసిన సి ఎఫ్ ఈ (కన్సెంట్ ఆర్డర్ ఫర్ ఎస్టాబ్లిష్మెంట్) పరిశీలించిన పిదప తొమ్మిది లక్షల 25 వేల లీటర్లు ప్రతిరోజు వ్యర్థ జలాలను పరిశ్రమ నుండి విడుదల చేసే దానికి అనగా 365.92500ని337625000 లీటర్లు అనగా 33 కోట్ల 76, 25 వేల లీటర్లు(1.25 టీఎంసీ ) వ్యర్థ జలాలను పరిశ్రమ నుండి బయటకు విడుదల చేసుకునే దానికి పర్మిషన్ ఇచ్చినట్లు గమనించడమైనది.కానీ వ్యర్థ జలాలను తరలించే మార్గమును సూచించలేదు.ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మంజూరు చేసిన సి ఎఫ్ ఈ ఆధారంగా 1.హానరబుల్ చైర్పర్సన్, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జి టీ) ,చెన్నై వారికి 2.హానరబుల్ చైర్ పర్సన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఏపీఎస్ హెచ్ ఆర్ సి) వారికి మరోతి శివ గణేష్ అనే నేను 20-01-2023 తేదీన రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు ప్రజా ఆరోగ్యంను పరిరక్షించవలసిందిగా ఫిర్యాదు చేయడమైనదని మరోతి శివ గణేష్ తెలియ చేశారు.

## గండేపల్లి లోలిమద్దిపట్ల రామకృష్ణచౌదరి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



కాకినాడ జిల్లా.జగ్గంపేట నియోజకవర్గంజగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. గండేపల్లి మండలం గండేపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు హాజరైనారు. ముందుగా గండేపల్లి చేరుకొన్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు గండేపల్లి గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు మహిళలు మంగళహారతులతో స్వాగతించగా, యువకులు అభిమాన నాయకునిపై పూలవర్షం కురిపించారు. గండేపల్లి వైయస్ అర్ పార్టీ సినియర్ మద్దిపట్ల రామకృష్ణచౌదరి ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరైనారు. ఎమ్మెల్యే చంటిబాబు ప్రతి గడపకు తిరిగి వారి కష్ట సుఖాలను అడిగితెలుసుకొన్నారు.వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల లబ్ది పొందిన లబ్ధిదారులును స్వయంగా కలుసుకొని వారికి అందుతున్న పథకాలపై వారి అభిప్రాయాలను అడిగితెలుసుకొన్నారు.కొన్ని కారణాలవల్ల లబ్ది పొందని వారిని గుర్తించి వారికి తొందరలోనే పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యకర్తలను కలుసుకొని వారితో కాసేపు ముచ్చటించారు.ప్రజలకు మంచి జరిగే ప్రతి కార్యక్రమం లోను తను ఉంటానని,కార్యకర్తలకు ఏ అవసరమోచ్చిన తనని సంప్రదిస్తే సకాలంలో పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైయస్ అర్ పార్టీ సినియర్ నాయకులు మద్దిపట్ల రామకృష్ణచౌదరి గండేపల్లి ఎంపీపీ చల్లగళ్ళ దొరబాబు, కందుల చిట్టిబాబు, పాముసూరిబాబు అన్ని గ్రామాల సర్పంచ్ లు బొర్రపాలెం సర్పంచ్ పోకల సుబ్బు మురారి సర్పంచ్ వసంత్ అధికారులు గ్రామ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీదే భవిష్యత్తు: బొమ్మిడి నాయకర్



నరసాపురం, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ విస్తృత స్థాయి సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యుడు, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు చేరువ చేసేలా ఈనెల 26వ తేదీ గురువారం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి జనసేన కార్యక్రమం పేరుతో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం, గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకొని పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను వివరిస్తామని తెలిపారు. గత మూడున్నర ఏళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అవినీతి, దౌర్జన్యాలు, మహిళలపై అత్యాచారాలు, అధిక ధరలు, ప్రతిపక్షాల వారిపై దాడులు తప్ప ఎక్కడా అభివృద్ధి లేదని వైసీపీ పాలనపై మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి పరిపాలనపై విరక్తి చెందిన ప్రజలు రానున్న ఎన్నికలలో జనసేన పార్టీకి బ్రహ్మరథం పట్టనున్నారని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా జనసేన ప్రభుత్వాన్ని స్థాపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కౌన్సిలర్లు తోట అరుణ, కొప్పాడ కృష్ణవేణి, సర్పంచులు బందెల భారతి, అందే వెంకటలక్ష్మి, పులపర్తి సూర్యనారాయణ, కొట్టు రామాంజనేయులు, బందెల ఎలీషా, ఎంపీటీసీలు అందే దొరబాబు, మారెళ్ళ మాధవి బళ్ళ హనుమంతు, సీనియర్ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు, చాగంటి మురళీకృష్ణ (చిన్న), జక్కం బాబ్జి, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపీకృష్ణ, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, గుబ్బల మారియ్య, నిప్పులేటి తారకరామారావు, ఆకుల వెంకట స్వామి, తోట నాని, ఇంజేటి దానం, వాతాడి రమేష్, గంటా కృష్ణ, కోపల్లి శ్రీనివాసు, దూది బాబు, బొక్కా చంటి, వీర మహిళలు అంబటి అరుణ, పోలిశెట్టి నళిని, పిప్పళ్ళ సుప్రజ, సముద్రాల సత్యవాణి, వలవల సావిత్రి, పలువురు నియోజకవర్గ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## రైల్వేగేటు సమస్యకు పరిష్కారం చూపండి



భీమవరం, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరంలో నిర్వహిస్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశాలలో పాల్గొనేందుకు మంగళవారం భీమవరం పట్టణానికి చేరుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు, బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నర్సింహారావులను నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు చాగంటి మురళీకృష్ణ (చిన్న) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసాపురం పట్టణంలోని 31 వ వార్డు చినమామిడిపల్లి రైల్వేగేట్ సమస్యను, ఆ సమస్య కారణంగా ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను చాగంటి మురళీకృష్ణ సోము వీర్రాజు, జీవీఎల్ నరసింహారావులకు వివరించి వారికి వినతిపత్రాన్ని అందజేశారు. రానున్న పార్లమెంటు సమావేశాలలో ఈ సమస్యను లేవనెత్తి రైల్వే గేటు సమస్యకు తగిన పరిష్కారం చూపి ఆప్రాంత ప్రజల ఇబ్బందులను తొలగించే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## వారాహి వాహనం పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజమండ్రి అర్బన్ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ



రాజమహేంద్రవరం:ప్రజాపాలన ప్రతినిధి: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజాయాత్ర సందర్భంగా నూతన వారాహివాహనం ప్రారంభోత్సవకు ప్రత్యేకమైన పూజను స్థానిక రాజమండ్రి గోదావరి గట్టు వద్ద నున్న పెద్దఆంజనేయస్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ పేరు మీద వారాహి వాహనం పేరు మీద వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజమండ్రి అర్బన్ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ ఈ కార్యక్రమంలో భాగంగా వారాహి యాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ 108 కొబ్బరికాయలు కొట్టిన అనుశ్రీ ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీలు వైవీడి ప్రసాద్ గెడ్డం నాగరాజు ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ సిటీ కార్యదర్శి అల్లాటి రాజు ,గుణ్ణం శ్యాంసుందర్, విన్న వాసు, జనసేన యువ నాయకులు బయ్యపునీడి సూర్య, జన సైనికులు విక్టరీ వాసు, మంచాల సునీల్, ఏడి ప్రసాద్, కుప్పిలి రాఘవ, మట్టపర్తి నాగరాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తప్పవు..: జిల్లా ఎస్పీ



మచిలీపట్నం టౌన్. జనవరి 24 ప్రజాపాలన : రోడ్డు భద్రతా , స్వేచత 2023 వారోత్సవాలలో భాగం గా చివరి రోజు గా జిల్లా ఎస్పీ స్పందన కాన్ఫరెన్స్ హల్ లో ఆర్ టి ఓ సీతాపతి ఆధ్వర్యంలో జరగగా ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పి జాషువా, అడిషనల్ ఎస్పీ రామాంజనయులు, ఆర్ టి సీ డిపో మేనేజర్ పెద్దరాజు లు పాల్గొన్నారు.మొదట అతిథులను పుష్పగుచ్ఛాలతో ఆహ్వానం పలుకగాసభా అధ్యక్షులు గా ఆర్ టి ఓ సీతాపతి వ్యవహరించారు.రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగం గా పలు స్కూల్, కాలేజ్ వారికి రోడ్డు భద్రతా విద్య మీద వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా భాహుపతి ప్రధానం చేశారు.అనంతరం స్కూల్, కాలేజ్ లలో బస్ డ్రైవ్స్ గా పనిచేస్తూ ఏటువంటి యాక్సిడెంట్ జరగకుండా విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్స్ కి సత్కరం చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ,ఒక్క యాక్సిడెంట్ లేకుండా విధులను నిర్వహిస్తున్న పర్తి ఒక్క డ్రైవర్ కి అభినందనలు తెలియజేశారు.డ్రైవ్ వృత్తి ప్యాషన్ గా ఉండి ఉన్నత విద్యలు చదువుకున్న వారు కూడా ఉన్నారు వారిని కూడా ఎస్పీ జాషువా అభినందనలు తెలియజేశారుద్వి చక్ర మరియు కార్ లు నడిపే డ్రైవర్స్ కి ముఖ్యం గా పరిమితి మించిన వేగంతో తో వాహనాలు నడిపితే యాక్సిడెంట్ అవడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుంది.అతి వేగం వలన వాహనాలు కంట్రోల్ అవక యాక్సిడెంట్అవుతున్నాయి. యాక్సిడెంట్ లో ప్రణ నష్టం జరిగింది అంటే ఆ కుటుంబం లో వారు రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు.అలాగే పోలీస్ శాఖ వారు డ్రంక్ అండ్ డ్రైవ్ పై విస్తుతం గా దాడులు , నాకబంధి లు చేస్తున్నారు అని రానున్న కాలం లో ఇంకా ఉధృతం చేస్తమని తెలిపారు. పలు సార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారి యొక్క లైసెన్స్ లు కూడా రద్దు చేస్తాం అని తెలిపారు.

### నారా లోకేష్ చేయబోవు యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని బీసీ సంఘం నాయకులు ప్రత్యేక పూజలు



మచిలీపట్నం టౌన్. జనవరి 24 ప్రజాపాలన : నారా లోకేష్ 27వ తేదీ నుంచి చేయబోవు యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని మచిలీపట్నం బీసీ సెల్ నాయకులు మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మూడు గంటల నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి పాదయాత్ర చేపట్టి దుర్గగుడిలో నారా లోకేష్ చేయబోవు పాదయాత్ర కు అవరోధాలు కలవకుండా చూడాలని దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు వంకాయ వెంకటేశ్వర్లు, నడకుదురు అర్జునరావు, శివకోటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


సంపాదకీయం

బుధవారం 25, జనవరి 2023

## కేసీఆర్‌కు, ఆంధ్రా అనుచరగణానికి జ్ఞానోదయమవుతుందా?

'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సరైన కేటాయింపులు చేయలేదని మీరు వాదించవచ్చు. కాని ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వేరు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఇచ్చిన తీర్పులను ఎలా వ్యతిరేకిస్తారు' అని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలంగాణ తరపున వాదించిన అడ్వొకేట్‌ను నిలదీసింది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డును నోటిఫై చేయాలని లేదా తమకు కేటాయించిన నీటి వాటా ఉపయోగించుకొనేందుకు అనుమతించాలని కర్నాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసు విచారణ సమయంలో తెలంగాణ అడ్వొకేట్ వైద్యనాథన్ పనిలో పనిగా కృష్ణ జలాల వివాదంలో అవశేష ఆంధ్రప్రదేశ్ వలన తమకు అన్యాయం జరుగుతోందని వాదించగా... సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ ఎదురు ప్రశ్న వేసింది. అంతేకాదు. 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తర్వాత తెలంగాణ విస్తీర్ణం ఏమైనా పెరిగిందా?' అని కూడా ధర్మాసనం ప్రశ్నించింది. అంతకు మునుపు తెలంగాణ అడ్వొకేట్ తెలంగాణలో కృష్ణ పరీవాహక ప్రాంతం 19 శాతం ఉండగా 12.8 శాతం మాత్రమే నీటి వాటా ఉందని, ఆంధ్రాలో ఎనిమిది శాతం పరీవాహక ప్రాంతం ఉండగా నీటి వాటా 22 శాతంగా ఉందని గణాంకాలు వివరించినపుడు ధర్మాసనం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన తీర్పుకు విభజిత ఆంధ్రప్రదేశ్ ఎలా బాధ్యత వహిస్తుందని, విభజన తర్వాత తెలంగాణ విస్తీర్ణం ఏమైనా పెరిగిందా అని ప్రశ్నించింది. రాష్ట్ర విభజన తర్వాత కృష్ణ జలాల వివాదంలో తెలంగాణ పెడుతున్న పేచీలకు న్యాయపరంగా ఆధారం లేదని ధర్మాసనం వేసిన ప్రశ్నలతో తేలిపోయింది. రాష్ట్ర విభజన తదుపరి ఆరు నెలల్లో కేంద్ర ప్రభుత్వం కృష్ణ యాజమాన్య బోర్డును నియమించాలి. బోర్డు నియామకం ఆలస్యం కావడంతో బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులు మేరకు (బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా పంపకం చేసింది) రెండు రాష్ట్రాలు ఒక ఒప్పందానికి వచ్చి ఆంధ్రప్రదేశ్‌కు 512 టియంసిలు, తెలంగాణ 299 టియంసిలు వాడుకొనేందుకు అంగీకరించాయి.. యాజమాన్యం బోర్డు నియామకం తర్వాత తెలంగాణ ఫిఫ్టీ-ఫిఫ్టీ సిద్ధాంతం తెర మీదకు పదే పదే తెచ్చినా యాజమాన్యం బోర్డు రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 85 సబ్ సెక్షన్ 8(1) మేరకు అమలులో ఉన్న ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య నీటిని పంపిణీ చేస్తోంది. యాజమాన్య బోర్డు మాత్రం తెలంగాణ వాకౌట్లు చేస్తున్నా, సమావేశాలు బహిష్కరిస్తున్నా విభజన చట్టం మేరకు నీటి పంపిణీకి సిద్ధం చేసింది. గమనార్హమైన అంశమేమంటే టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా జాతీయ పార్టీగా మార్పు చేసిన తర్వాత కూడా పార్లమెంటు ఆమోదించిన విభజన చట్టాన్ని నిస్సిగ్గుగా కేసీఆర్ వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తుంటే ఆంధ్రప్రదేశ్ నుంచి కొందరు వెళ్ళి గులాబీ కండువాలు కప్పుకొని వచ్చారంటే వీరిని ఏమని పిలవాలి?శ్రీశైలం జలాశయం కనీస నీటిమట్టం 854 అడుగులు మార్పుచేయాలని, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఆంధ్రా కేవలం 34(19о15)టియంసిలు మాత్రమే తీసుకోవాలని, అందుకు అంగీకరించితేనే శ్రీశైలం జలాశయం రూల్ కర్వ్ ముసాయిదాలో సంతకం పెడతామని చట్టబద్ధమైన బచావత్ ట్రిబ్యునల్ అవార్డుతో పాటు రాష్ట్ర విభజన చట్టాన్ని తెలంగాణ వ్యతిరేకిస్తోంది. పైగా ఫిఫ్టీ ఫిఫ్టీ వాటా ఇస్తేనే యాజమాన్యం బోర్డు సమావేశాలకు హాజరవుతామని వాదించే కేసీఆర్ నాయకత్వంలో గల బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా ఆంధ్రప్రదేశ్‌కు చెంది ఉన్నతోద్యోగం చేసిన ఒక అధికారి, పార్టీలు మార్చిన ఒక మాజీ మంత్రి నేతృత్వం వహిస్తున్నారంటే ఆంధ్రప్రదేశ్ ప్రజల గొంతు కోయడం తప్ప వేరు కాదు. తుదకు సుప్రీంకోర్టు కూడా తెలంగాణ వాదనను తప్పు పట్టిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేతలు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పవలసి ఉన్నది. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి కూడా తెలంగాణకు ఏదైనా అన్యాయం జరిగివుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలో అన్ని రాష్ట్రాల మధ్య నీటి పంపకం జరిగినపుడు తప్ప అవశేష ఆంధ్రప్రదేశ్ అవతరించిన తర్వాత కాదని, పైగా రెండు తెలుగు రాష్ట్రాలు ఎగువ రాష్ట్రాలకు వ్యతిరేకంగా పోరాడాలనే వాదనను కేసీఆర్ పెడ చెవిన పెట్టారు. తాజాగా కర్ణాటకలో ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో బిజెపి ఆధ్వర్యంలో గల రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో నానుతున్న కేసును విచారణకు తీసుకువచ్చింది. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుపై ఉన్న స్టే ఎత్తివేసి గెజిట్ నోటిఫై చేయాలని లేదా కనీసం తమ వాటా నీళ్లు వాడుకొనేందుకు అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరింది. ఒక వేళ ఇందులో దేనికి అనుమతి లభించినా దిగువ రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నోళ్లు వెళ్లబెట్ట వలసినదే. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ కృష్ణలో పంపకానికి చుక్క నీరు లేకుండా నికర మిగులు జలాలను అన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు క్యారీ ఓవర్ కింద మిగిల్చిన 150 టియంసిల నీరు తప్ప, చుక్క నీరు మిగిలి లేదు. కేసీఆర్ ప్రభుత్వం ఇంతకాలం ఆంధ్రప్రదేశ్‌తో రాజకీయ అవసరాల రీత్యా సెంటిమెంట్ కోసం తగాదా పడుతుండగా, ఇప్పుడు ఎగువ రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసు విచారణకు తీసుకువచ్చి మెడ మీద కత్తి పెట్టాయి. కేసీఆర్ ప్రభుత్వానికి ఇప్పుడు గాని తత్వం బోధపడలేదు.సుప్రీంకోర్టు ఒక వేళ బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డు నోటిఫైకి అనుమతి ఇచ్చినా లేదా కర్నాటకకు దాని వాటా వినియోగానికి అనుమతించినా పర్యావరణ కేటాయింపులు పోగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు నికరంగా దక్కేది 38 టియంసిలు మాత్రమే. ఇందులో తెలుగుగంగకు 25 టియంసిలు, జూరాలకు 9టియంసిలు, ఆర్డీయస్ 4టియంసిలు ఉన్నాయి. రాష్ట్ర విభజన చట్టం 11 షెడ్యూల్‌లో పేర్కొన్న రెండు రాష్ట్రాల ప్రాజెక్టులకు క్యారీ ఓవర్ కింద మిగిలిన 150 టియంసిలు తప్ప వేరు గతి లేదు. శ్రీశైలం జలాశయం నుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు కనీసం 400 టియంసిలు అవసరమౌతుంది. సుగుణమేమంటే కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు మేల్కొని సుప్రీంకోర్టులో పటిష్టమైన వాదన వినిపిస్తూ పనిలో పనిగా ఆంధ్రాపై కూడా ఒక రాయి వేసి అభాసుపాలైంది. ఇన్నాళ్లకు కొసమెరుపు ఏమంటే 'కావేరి లాగా కృష్ణ నదీజలాల విషయంలో దిగువ రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భిక్ష పాత్ర పట్టుకొని ఎగువ రాష్ట్రాలపై ఆధారపడి బాధపడాల్సి వస్తోందని' సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు తెలంగాణ అడ్వొకేట్ వైద్యనాథన్ వాపోవలసి వచ్చింది. మరో అంశమేమంటే సుప్రీంకోర్టులో కర్ణాటకకు అండగా మహారాష్ట్ర అఫిడవిట్ వేసింది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డు నోటిఫై చేసేందుకు అనుమతించాలని కోరింది. ఇన్నాళ్లూ ఆంధ్రప్రదేశ్‌తో తగాదాపడుతున్న కేసీఆర్‌కు ఎగువ రాష్ట్రాలు రెండూ జట్టు కట్టడంతో కనువిప్పు కలిగివుండాలి. కానీ ఆంధ్రప్రదేశ్‌తో సామరస్యానికి మాత్రం ఆయన సిద్ధంగా లేరు. రాష్ట్రానికి చెందిన కొందరు బిఆర్ఎస్ జెండా మోసే ముందు చట్ట విరుద్ధంగా కేసీఆర్ ఆంధ్రప్రదేశ్‌ని జల వివాదంలో పెడుతున్న ముప్పు తిప్పలకు ప్రజలకు సమాధానం చెప్పవలసి ఉంది.

# సమైక్యతే కాదు, సంక్షేమమూ ముఖ్యమే



రాహుల్ గాంధీ ఏమిటి? 'పప్పు'?- ఇంకెంత మాత్రం కాదు. తన గురించి ప్రజల్లో ఆ విధంగా ఉన్న మనశ్చిత్రాన్ని ఆయన ఎట్టకేలకు రూపుమాపుకున్నారు. ఇప్పుడు ఆయన బృహత్ కర్తవ్యాలను నిర్వహించేందుకు సంకోచించే నాయకుడు ఎంత మాత్రంకాదు. అదంతా గతం. ఇప్పుడు ఆయనలో ఒక మంచి మార్పు వచ్చింది. రాహుల్‌లో కొత్త నాయకుడిని ఆవిష్కరించిన భారత్ జోడో యాత్ర ఎన్నికలలో విజయావకాశాలను మెరుగుపరచుకునేందుకు ఉద్దేశించింది ఎంత మాత్రం కాదు. రాజకీయ ప్రయోజనాలు దాని పాక్షిక లక్ష్యం మాత్రమే. రాహుల్ ఉపన్యాసాలు. ప్రజలతో మాటా మంతీ ఆ యాత్రకొక విశిష్ట అర్థాన్ని కల్పిస్తున్నాయి. ఎన్నికల ప్రయోజనాలకు అతీతమైన 'రాజకీయాల'ను నెలకొల్పేందుకు అవి లక్ష్యిస్తున్నాయి సంకుచిత రాజకీయాలు సామాజిక సామరస్యాన్ని దెబ్బ తీయడాన్ని అవి ప్రశ్నిస్తున్నాయి. సమాజ జీవితాన్ని భయ విద్వేషాల నుంచి బయటపడవేసేందుకే జోడో యాత్ర జరుగుతోంది. ప్రధాన స్రవంతికి ఆవల ఉన్న ప్రజలతో సైతం సంబంధాలను పెంపొందించుకునేందుకే సామాజిక కార్యకర్తలతో కలిసి రాహుల్ నడుస్తున్నారు. అవును, నడుస్తున్నారు- జాతి హృదయంలోకి. రాహుల్ గురించి ప్రజల్లో నెలకొన్న కొత్త భావన ఏమిటి? అధికారాన్ని కైవసం చేసుకునేందుకు ఆరాటపడుతున్న నాయకుడు కానే కాదని, సమస్యల పరిష్కారానికి సుదీర్ఘంగా కృషి చేయవలసిన అవసరముందని అర్థం చేసుకున్న విజ్ఞుడుగా ఆయన్ని అనేక మంది భావిస్తున్నారు. ఆయనలో వచ్చిన మార్పుకు హర్షిస్తున్నారు. ఒక రాజకీయ పార్టీగా ఉన్న భారత జాతీయ కాంగ్రెస్, స్వార్థపర ఎన్నికల ప్రయోజనాలకు అతీతంగా సామాజిక నిరసనోద్యమాలు అన్నిటినీ సమ్మిళితం చేసుకునే ఒక ఉద్యమంగా పరిణమించాలని నేను చాలా కాలం క్రితమే అభిలషించాను. దాని గురించి సవివరంగా రాశాను. భారత్ జోడో యాత్ర కచ్చితంగా అటువంటి మార్పును సాధించింది. కాంగ్రెస్ క్రియాశీలతకు ఒక కొత్త కథనాన్ని నిర్దేశించింది. భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో నరేంద్ర మోదీ సూచనలు ఆ వాస్తవాన్ని పూర్తిగా ప్రతిబింబించాయి. ముస్లింలు బీజేపీకి ఓటు వేయకపోయినప్పటికీ వారితో సన్నిహిత సంబంధాలు నెలకొలుపుకోవాలని ఆయన హితవు చెప్పలేదూ? చర్చిల గురించి, సూఫీ సద్గోష్ఠుల గురించి కూడా ఆయన మాట్లాడారు.భారత్ జోడో యాత్ర ప్రభావశీలతను నరేంద్ర మోదీ సరిగానే అర్థం చేసుకున్నారు. బీజేపీ ప్రచార శక్తి అంతా 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్'. అయితే ఇప్పుడు జోడో యాత్ర ఆ నినాద స్ఫూర్తిని, ఆకర్షణీయతను తగ్గించి వేస్తోంది. యాత్ర సందర్భంగా సమాజంలోని అత్యంత అట్టడుగు వర్గాల ప్రజలతో కూడా రాహుల్ కలగలసి పోవడం జోడో యాత్రకు ఒక అర్థవంతమైన ప్రాధాన్యాన్ని సమకూర్చుతోంది. ఆయన చూపుతున్న సహానుభూతి సాధికారికమైనది. ఆయన వ్యక్తం చేస్తున్న ప్రేమానురాగాలు చిత్తశుద్ధితో కూడుకున్నవి. తను మాట్లాడడం కంటే గోడు వెల్లబోసుకుంటున్న అభాగ్య ప్రజల మాటలను వినడానికే ఆయన అధిక ప్రాధాన్యమివ్వడం లేదూ? సందేహం లేదు, తాము కోరుకుంటున్న నాయకుడు రాహుల్‌లో ప్రభవిస్తున్నాడని ఎంతో మంది భావిస్తున్నారు. రాహుల్‌లో తమకొక ఆత్మీయమూర్తిని ప్రజలు దర్శిస్తున్నారు. ఆయన మాటలు వారిలో అటువంటి సంవేదనను కలిగిస్తున్నాయి. ఆత్మీయుడు అని ప్రజల్లో ఏర్పడిన రాహుల్ గురించిన మనశ్చిత్రం మహాశక్తిమంతుడు అయిన నాయకుడుగా నరేంద్ర మోదీకి ఉన్న ప్రతిష్ఠను సవాల్ చేస్తోంది.రాహుల్ గాంధీ రాజకీయేతర స్వరంలోని కొత్తదనం ఏమిటి? అది సార్వజనీనమైనది. సకల మతాలు, కులాలకు స్ఫూర్తినిచ్చే సమ్మిళిత సందేశం, మోదీ స్వరం హిందూ మత కేంద్రితమైనది. అన్య వర్గాలను చాలవరకు మినహాయిస్తున్న స్వరమది. మరి రాహుల్ గాంధీ స్వరంలో అంతర్భూతంగా ఉన్న పౌర సంఘీభావం మెజారిటీవాద ఆధిపత్య భావనలను అంతమొందిస్తుందా? రాహుల్ ప్రభావం మూలంగా మోదీ సైతం ఒక సంకీర్ణ స్వరాన్ని వినిపించవలసివున్నదా? మోదీ వైఖరికి విరుద్ధంగా రాహుల్ ఆలంబన చేసుకున్న సమ్మిళిత ఆధ్యాత్మికత మోదీ స్వరం సాధికారికతను ప్రశ్నించగలదా? ప్రస్తుత ప్రభుత్వ మెజారిటీవాద పాలనలో ముస్లింలు నానా వెతలకు గురవుతున్నారని, అయితే హిందువులు ఎటువంటి లబ్ధి పొందడం లేదనే సత్యాన్ని సంఘటితమైన హిందువుల చే గుర్తింప చేయగల శక్తి దానికి ఉన్నదా? సమ్మిళిత పరిస్థితులలో అభివృద్ధికి అవకాశాలు మెరుగ్గా ఉంటాయనే నిగూఢ సందేశం దానిలో ఉన్నదా?ప్రజల వైఖరుల్లో రాహుల్ మార్పులు సాధించగలిగితే బీజేపీ కథనాలు ప్రభావశీలతను కోల్పోతాయి. గతంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు సంకోచించిన రాహుల్ ఇప్పుడు దేశ సమైక్యతను సంరక్షించేందుకై ఎటువంటి బాధ్యతలనైనా నిర్వహించేందుకు సుముఖత చూపుతున్నారు. దేశ రాజకీయాల భావి గమనానికి దేశ నాయకత్వ బాధ్యతలకు రాహుల్ సంసిద్ధత చాలా కీలకమైనది. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 'మృదు హిందూత్వ'కు పరిమితమవకుండా ప్రత్యామ్నాయ సామాజిక కరుణశీల దార్శనికతకు దృఢంగా నిబద్ధమయినప్పుడు బీజేపీ రాజకీయ వైఖరిలోనూ ఆశ్చర్యకరమైన మార్పు సంభవించడం ఖాయం. కఠిన హిందూత్వ విధానాలను విడనాడి 'మృదు హిందూత్వ' వైపు ఆ పార్టీ తప్పకుండా మొగ్గటమే ఆ మార్పు.సరే, బీజేపీ ప్రభుత్వ పాలన ప్రజాభీష్టాలకు అనుగుణంగా ఉన్నదా? లేదు. ఇది ఆ పార్టీ తన హిందూత్వ ఎజెండా అమలుపరచడంలో వెనక్కు తగ్గేలా చేస్తుంది. 'మృదు హిందూత్వ' పట్ల బీజేపీ మొగ్గు ఆ పార్టీకి ఒక కొత్త ప్రతిష్ఠను సమకూరుస్తుందా? మరిన్ని నియోజక వర్గాలలో దాని విజయావకాశాలను మెరుగుపరుస్తుందా? మరింత విస్తృతంగా ప్రజానీకానికి, ముఖ్యంగా యువజనులు, మహిళా ఓటర్లకు సన్నిహితం చేస్తుందా? మోదీకి ఉన్న సమున్నతమైన 'శక్తిశాలి నేత' అనే ప్రఖ్యాతికి తోడు ఎన్నికల ప్రచారంలో దూకుడు, కర్కశత్వం తగ్గితే బీజేపికి రాజకీయ లబ్ధి సమకూరుతుందా? మోదీని మూడోసారి ప్రధానమంత్రిగా అంగీకరించేందుకు ప్రజలు సానుకూలత చూపుతారా?ఎవరూ ఊహించలేని విధంగా తన స్వరాన్ని వేగంగా మార్చివేయగల రాజకీయవేత్త నరేంద్ర మోదీ. ఆయన ఆచరణవాది. ఎలాగైనా సరే కార్యసాధకతే ఆయనకు ముఖ్యం. కనుకనే ప్రయోజనం చేకూర్చని ఏ లక్ష్యానికీ ఆయన కట్టుబడి ఉండరు. రాజకీయ ప్రయోజనాలకు ముస్లింలకు వ్యతిరేకంగా భావోద్వేగాలను రెచ్చగొట్టగలరు, రెచ్చగొట్టకుండా సంయమనమూ చూపగలరు. ఈ కారణంగానే ప్రజల మనస్సుల్లో తన గురించి ఒక కొత్త ముద్రను ఏర్పరచుకోవడం రాహుల్ గాంధీకి కష్టసాధ్యమైన విషయం. తార్కికంగా చూస్తే ప్రజలకు రాహుల్ సన్నిహితుడవుతున్న కొద్దీ బీజేపీ వ్యూహంలో మోదీ మార్పులు తీసుకువస్తారు. ఇటువంటి పరిణామాన్ని భారత్ జోడో యాత్ర నివారించగలుగుతుందా? ఇందుకు తగిన శక్తి దానికి ఉన్నదని భావించడానికి ఆస్కారం లేకుండా ఉన్నది. ప్రస్తుత నిరాశామయ రాజకీయ పరిస్థితులలో అదొక ఆశాజ్యోతిని వెలిగించిన మాట నిజమే. అయితే సంక్షేమానికి అమిత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మాత్రమే అది సుస్థిరంగా, సుదీర్ఘంగా వెలిగేలా చేసుకోగలం. మరి బీజేపీ ప్రభుత్వం కూడా సంక్షేమ కార్యక్రమాలకు అగ్రప్రాధాన్యమిస్తోంది కదా అది అమలుపరుస్తున్న లావాదేవీల, జీవనాధార సంక్షేమ విధానాల స్థానంలో కొత్త సంక్షేమ విధానాలను ప్రవేశపెట్టి తీరాలి. ప్రజల్లో తన పట్ల నెలకొన్న కొత్త భావనను మరింతగా దృఢతరం చేసుకోవాలంటే కాంగ్రెస్‌కు ప్రభావశీలమైన సంక్షేమవాద ఎజెండాను ఆయన నిర్దేశించాలి.కాంగ్రెస్‌లో సంస్థాగతమైన బలహీనతలు చాలా చాలా ఉన్నాయి. అయినప్పటికీ పాత పెన్షన్ విధానాన్నే అమలుపరుస్తామన్న హామీతోనూ, 'అగ్నివీర్' విధానాలను తీవ్రంగా వ్యతిరేకించడం ద్వారాను హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించింది. తదుపరి విడత భారత్ జోడో యాత్ర సందేశం కేవలం సామాజిక కరుణశీలతకే పరిమితం కాకూడదు. సంక్షేమ హామీలు కొరవడిన దయాళుత్వం వల్ల ప్రయోజనం ఉండదు. దేశ రాజకీయాలలో నిర్ణయాత్మక మార్పుకు అది ఏ విధంగానూ దోహదం చేయదు. దీనిని దృష్టిలో ఉంచుకుని సుసంగతమైన సంక్షేమ విధానాలను కాంగ్రెస్ ప్రకటించాలి. నిర్దిష్ట కాలపరిమితిలో వాటిని అమలుపరుస్తామని స్పష్టంగా చెప్పాలి. ఇందులో భాగంగా మెరుగైన విద్యావకాశాలను కల్పిస్తామని రాహుల్ వాగ్దాన మివ్వాలి. 'కేజీ నుంచి పీజీ దాకా ఉచిత విద్య' అన్న హామీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఇతోధికంగా తోడ్పడిందనే విషయాన్ని కాంగ్రెస్ దృష్టిలో పెట్టుకోవాలి. విద్య ద్వారా సాధికారిత సాధించాలన్న అసంఖ్యాక ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి. విద్యతో పాటు ఆరోగ్య భద్రత, విద్యుత్, వ్యవసాయ సబ్సిడీలు మొదలైన రంగాలకు భారీ మొత్తాల్లో నిధులు సమకూర్చాలి. సామాజిక కరుణశీలతతో కూడిన వ్యవస్థీకృత సంక్షేమ విధానాలు బీజేపీ పట్ల ప్రజల మొగ్గును నిరోధిస్తాయి. అంతేకాక అటువంటి ఎజెండా కాంగ్రెస్ తన సంస్థాగత బలహీనతలను అధిగమించడంలో కాంగ్రెస్‌కు విశేషంగా తోడ్పడుతుంది. నయా ఉదారవాదవాద విధానాలను సమర్థించే వారిని సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని రాహుల్‌కు భారత్ జోడో యాత్ర కల్పించింది. అయితే ఆ దిశలో ఒక కొత్త దార్శనిక స్పష్టతను ఆయన సాధించగలడా? ఇప్పటివరకు ఆయన చెప్పిన విషయాలేవీ అందుకు ఆశాజనకమైన సూచనలుగా లేవు. ప్రపంచ వ్యాప్తంగా కొత్త పవనాలు వీస్తున్నాయి. బ్రెజిల్‌లో లూలా, చిలీలో వామపక్షాలు అధికారానికి రావడం సామాజిక ప్రజాస్వామిక రాజకీయాలు సుసాధ్యమేనన్న భరోసాను కలిగిస్తున్నాయి. భారత్‌కు ఇప్పుడు ఒక లూలా అవసరం. మరి రాహుల్ గాంధీ భారతదేశ లూలా అవుతారా?

# న్యాయ వ్యవస్థే అత్యున్నతమైనది!

అఖిల భారత శాసన సభాధ్యక్షుల సమావేశంలో న్యాయవ్యవస్థ పాత్రపై లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్ చర్చను లేవనెత్తారు. దీనిపై దేశ ప్రజలు అప్రమత్తం కావాలి. జాతీయ న్యాయ నియామకాల కమిషన్ (ఎన్‌జేఏసీ) విషయమై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పార్లమెంటు సార్వభౌమాధికారానికి భంగకరమని, ప్రజాతీర్పును అగౌరవపరిచేదని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అభివర్ణించారు.న్యాయ వ్యవస్థపై పాలకపక్షం చేస్తున్న దాడి ఇప్పుడు బహిరంగమైంది. మనం ఇసుకలో తలదూర్చిన ఉష్ట్రపక్షిలా ఉండలేమని ఆయన అన్నారు. ఇందుకు మద్దతుగా రాజ్యాంగం నిర్దేశించిన అధికార విభజన సూత్రాన్ని సుప్రీంకోర్టు అనుసరించాలని స్పీకర్ ఓం బిర్లా అన్నారు. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలతో సామరస్యంగా న్యాయ వ్యవస్థ పనిచేయాలని ఈ ఇద్దరు పెద్ద మనుషులు కోరుతున్నారు.నీవెంత ఉన్నతస్థానంలో ఉన్నా, రాజ్యాంగం నీకన్నా ఉన్నతమైనది. ఇదీ ప్రజాస్వామ్య సూత్రం. భారతదేశంలో ఇదేవిధంగా ఉంటుంది. రాజ్యాంగం ప్రాథమిక పత్రం, పరమోన్నతమైనది. శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖలను ఏర్పాటుచేయడమే కాదు, వాటి అధికారాలను, పరిమితులను నిర్వచించింది. 1946 డిసెంబర్ 11ననే రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగసభకు ఈ విషయాన్ని గుర్తు చేశారు. మనం ఎంతోకాలంగా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నాం. ఈ రాజ్యాంగసభ ఏర్పాటుకు మూడు కారణాలున్నాయి. మొదటిది, మన దేశభక్తుల త్యాగాలు. రెండవది, బ్రిటిష్ దేశ చరిత్ర, వారి స్వార్థం, వారి ఔదార్యం. మూడవది, ఇప్పటి ప్రపంచ పరిస్థితులు, తీవ్రమైన పరిస్థితు లు, ప్రపంచంలో చెలరేగుతున్న శక్తులు. ఈ పరిస్థితుల సమ్మేళనంలోనే మన రాజ్యాంగ సభ ఉనికిలోకి వచ్చింది.రాజ్యాంగం ప్రజలకు ప్రాథమిక, ఇతర హక్కులను కల్పించింది. కానీ అంబేద్కర్ చెప్పినట్టు.. 'తమ హక్కులకు భంగం వాటిల్లినప్పుడు వాటిని కాపాడుకునే మార్గం లేకపోతే, ఆ హక్కులు లేన ట్టే'. ఈ మేరకే 32వ అధికరణం ఏర్పడ్డది. ఇది హక్కుల పరిరక్షణకు సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం కల్పించింది. 13 (2) అధికరణం ప్రత్యేకమైనది. రాజ్యం ఈ భాగం కల్పించిన హక్కులను రద్దు చేయలేదు, బలహీనపరచలేదు. ఇందుకు భిన్నం గా చేసిన ఏ చట్టమైనా చెల్లుబాటు కాదని ఈ అధికరణం స్పష్టం చేసింది.ఈ అధికరణం రాజ్యాంగసభలో 8వ అధికరణంగా చర్చకు వచ్చింది. 1948 నవంబర్ 25, 26, 29 తేదీలలో చర్చ జరిగింది. 1971లో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 24వ (రాజ్యాంగ) సవరణ ద్వారా 13వ అధికరణంలో ఉప అధికరణం (4)ను పార్లమెంటు చొప్పించింది. 368 అధికరణం ప్రకారం చేసే సవరణలకు 13 అధికరణం వర్తించదని పేర్కొన్నారు. దీం తో 13వ అధికరణం బలహీనపడింది. ఈ సవరణ తర్వాత కాలంలో తెచ్చింది. పార్లమెంటులో కాంగ్రెస్‌కు ఉన్న మెజారిటీ వల్ల జరిగింది. పార్లమెంటుకు రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఉన్నప్పటికీ, 368 అధికరణం కింద రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చలేదని కేశవానంద భారతి-కేరళ రాష్ట్రం కేసులో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ప్రాథమిక హక్కులు, చట్టబద్ధ పాలన, న్యాయసమీక్ష, అధికార విభజన, స్వతంత్ర న్యాయ వ్యవస్థ మొదలైనవి మౌలిక స్వరూపం కిందికి వస్తాయి.

## మాస్టర్ కీ డైరీ ఆవిష్కరించిన జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్య



శ్రీకాలహస్తి ప్రజాపాలనప్రతినిది : శ్రీకాలహస్తి అంబెద్కర్ కూడలి యందు ప్రజాపాలన మరియు మాస్టర్ టీవీ చానెల్ యొక్క డైరీ ని ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నంకాలయ్య మాట్లాడుతూ బహుజనలంతా ఏకమవాలని బహుజన రాజ్యాధికారం కోసం రాజ్యాధికారం కోసం ఐక్య పోరాటం చేయవలసిన అవసరం ఉందని కోరారు తరాలు మారిన తల రాతలు మారని జీవితాలు బడుగు బలహీన వర్గాలవి బడుగు బలహీన వర్గాలు ఏకమై రాజ్యాధికారం కోసం కృషి చేయాలని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ చెప్పారు బహుజనులందరినీ ఒక్కటి చేసే ప్రయత్నం చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో రాజులపాలెం రమేష్ నెంబర్ వన్ హాస్టల్ వార్డెన్ సదాశివయ్య సార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మంతెనకు పొత్తూరి పరామర్శ



నరసాపురం, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) : ఇటీవల హైదరాబాదులో కాళ్లకు శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజును నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మాజీమంత్రి పితాని సత్యనారాయణతో కలిసి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మంతెన రామరాజు ఆరోగ్య పరిస్థితిని, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నరసాపురం పట్టణ తెదేపా అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

## అనుశ్రీ సత్యనారాయణ చేతుల మీదుగా బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ 2023 బ్రౌజర్ రిలీజ్



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక లాలాచెరువు లో విజయ్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ మినీ సబ్ జూనియర్ ఓపెన్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ 2023 బ్రౌజర్ రిలీజ్ జరిగింది. ఈ టోర్నమెంట్ కి అనుశ్రీ సత్యనారాయణ స్పాన్సర్ షిప్ చేయడం జరిగింది. బ్యాట్మెంటన్ కోచ్ విజయ్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీరాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ హాజరై బ్రౌజర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనుశ్రీ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ ఈనెల 28 మరియు 29 తారీకుల్లో జరుగుతుందని దీనికి అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు రావడం జరుగుతుంది అండర్ 9 అండర్ 11 అండర్ 13 అండర్ 15 విభాగాలకి సంబంధించి బాల బాలికలు 28 మరియు 29 తారీకుల్లో పాల్గొంటారు ఈ అండర్ 9 అండర్ 11 విభాగాలు స్టేట్లో మొట్టమొదటిసారిగా రాజమండ్రిలో విజయ్ బ్యాట్మెంటన్ అకాడమీలో జరగబోతుందని వచ్చే క్రీడాకారులకి మరియు వారి తల్లిదండ్రులకు కోచులకు అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ వై వి డి ప్రసాద్ గెడ్డం నాగరాజు ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ సిటీ కార్యదర్శి విన్నా వాసు జనసేన యువనాయకుల బయ్యపునీడి సూర్య పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ మెంబర్స్ జయప్రదం చెయ్యాలని కోరారు.

## సీమ నేలపై బడుగు బలహీన వర్గాల కోసం గర్జించిన నేత పరిటాల రవి: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి మాజీ మంత్రివర్యులు పరిటాల రవి18వ వర్ధంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు తదితర తెదేపా నాయకులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమా ల లు వేసి ఘనమైన నివాళి అర్పించారు ఈ సంద ర్భం గా ఆమె మాట్లాడుతూపీడిత ప్రజలకు స్వేచ్ఛ, స్వా తంత్ర్యాలను అందించాలన్న తపనతో తన జీవితా న్ని ప్రజలకే అంకితం చేసిన నాయకుడు పరిటాల ర వీంద్ర అన్నారు

## జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో పాల్గొన్న శ్రీకాలహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూధరెడ్డి



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి:నీ మీద మీ జీవితమే కాదు,మీ కుటుంబ సభ్యుల జీవితాలు కూడా ఆధారపడి ఉన్నాయి. మీ కుటుంబ సభ్యుల సంతోషం కొరకు ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించండి – బియ్యపు మధుసూదన్ రెడ్డి జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వద్ద రవాణా మరియు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు. ముందుగా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఎమ్మెల్యే గ రవాణా మరియు పోలీస్ శాఖ వారితో అలాగే పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి హెల్మెట్ ధరించి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. అతివేగం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహన దారులు వేగం తగ్గించాలని సూచించారు. ప్రతీ ద్విచక్రవాహన దారుడు హెల్మెట్ తప్పని సరిగా కలిగి ఉండాలని అలాగే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. మీకోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని కావున మీ కుటుంబ సభ్యుల సంతోషం కొరకు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా బైక్ నడుపుతూ హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,%ఖ్రూ% విశ్వనాధ్,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు,సర్కిల్ ఇన్స్పెక్టర్లు అజయ్ కుమార్,విక్రమ్,జిల్లా వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ సిరాజ్,బోర్డు మెంబర్ మున్న రాయల్,ఆర్కార్డ్ శంకర్,నాని, సునీత సింగ్,పులి రామచంద్ర,శ్రీవారి సురేష్,ఫజల్, మురళీకృష్ణ రెడ్డి, రవి,జయరామయ్య, దాము,భవాజి,మనీ,బాబు,చిట్టి, అలాగే రవాణా శాఖ మరియు పోలీస్ శాఖ వారు పాల్గొన్నారు.

## జిల్లాకార్యధర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో జనసేనపార్టీ పూజా కార్యక్రమం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేటలో జనసేన నాయకులు బుదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక ఆంజనేయస్వామి ఆలయం మరియు యర్రవరం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ మా అధ్యక్షులు ఈరోజు కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో వారాహి వాహనం పూజ చేయించి ప్రజా క్షేత్రంలోకి రాబోతున్నారు. మన ఆంధ్రప్రదేశ్ లో ఈ వై. సీ. పి. దుర్మార్గపు, దౌర్ధన్య, ఆక్రమణ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ఆయన చేపట్టభోయే వారాహీ ప్రజాక్షేమ యాత్ర విజయవంతం అవ్వాలని, రాభోయే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలలో మా అధినేత పవన్ కళ్యాణ్ మరియు మా నాయకులకి ప్రజలు బ్రమ్మరథంపట్టి మా జనసేనపార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటితో గెలిపించి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వడానికి ప్రజల ఆశీసులు ఉండాలని, అలాగే ఆయన తలపెట్టిన ప్రతీ కార్యక్రమం విజయవంతం అవ్వాలని మన నియోజకవర్గం తరుపున మా జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులందరం ఈ పూజా కార్యక్రమం జరిపించాము. ఈ కార్యక్రమంలో జిల్లా సంసుక్తకార్యధర్శి స్వామిని మణిభాస్కర్ (బాలు), కిర్లంపూడి మండలాధ్యక్షుడు ఉలిసి అయిరాజు, గోకవరం మండల మహిళా అధ్యక్షురాలు చల్లా రాజ్యలక్ష్మి, జగ్గంపేట మండల యూత్ అధ్యక్షుడు మొగిలి గంగాధర్, నియోజకవర్గ నాయకులు పాఠోలుసీతారామ స్వామి, పాలిశెట్టి సతీష్, జగ్గంపేట మండల చిరంజీవి యువత అధ్యక్షుడు మద్దూరి ప్రసాధ్, మండల ప్రధాన కార్యధర్శి మండపాక శ్రీరామ్, మండల కార్యధర్శి తుమ్మలఫణీద్ర, మండల ప్రధాన కార్యధర్శి గండికోట వీర పాండు, గండేపల్లి మండల ప్రధాన కార్యధర్శి సింగులూరి రామధీప్, ప్రధానకార్యధర్శి గ్రంది సుబ్రహమన్యం, ఏలేశ్వరం మండల ప్రధానకార్యధర్శి గంగిరెద్దుల మణికంఠ, గండేపల్లి మండల సమ్యుక్త కార్యధర్శి మందల మహేష్, మురారి గ్రామ ఉపాధ్యక్షుడు కోశెట్టి రాజు, ఉపాధ్యక్షుడు పోతుల రమణ, జగ్గంపేటటౌను ఉపాధ్యక్షుడు సూరపురెడ్డి నరేష్, జగ్గంపేట జనసైనికులు తోరోతు శ్రీరామ్, పవిడిశెట్టి సాయిచంద్ర, గోపి స్వామి, వడ్డి మణికంఠ, మిల్క్, చీకట్ల ప్రసాధ్, తోగర రాజు, ప్రసాధ్, జగదీష్, నియోజకవర్గ జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త కర్రీ రామచంద్ర రెడ్డి( శ్రీనివాస్ రెడ్డి) పుట్టినరోజు వేడుకలు



జగ్గంపేట ప్రజాపాల ప్రతినిధి.కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 24: ప్రముఖ పారిశ్రామికవేత్త ఆధ్యాత్మిక సేవకుడు కర్రీ రామచంద్ర రెడ్డి( శ్రీనివాస్ రెడ్డి) పుట్టినరోజు వేడుకలు పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జె.వి.ఆర్ గ్రూప్స్ అధినేత జీను మణి బాబు, కింగం రమణ, ఆధ్వర్యంలో కర్రీ రామచంద్ర రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన జిల్లా కార్యదర్శి లు స్వామిన మణి భాస్కర్ అనే సూరంపాలెం బాలు, బొదిరెడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడి వద్ద కేక్ కట్ చేయించి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అనేక దైవ కార్యక్రమాలు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న కర్రీ రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు గండేపల్లి కిర్లంపూడి మండలాల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, చదరం చంటి బాబు, నీలం శ్రీను, అడబాల భాస్కరరావు, రేఖ బుల్లి రాజు, కందుల వీరబాబు( సిమెంటు కొట్టు వీరబాబు) వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య నే దూరి గణేష్ రాయి సాయి, కోడూరి రమేష్, కొండ్రోతు శ్రీను, కంటే బుల్లెబు, బిక్కిన బాబి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 27వ తారీకు నుంచి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్ర ధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రని పుర స్క రించుకొని పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ క మిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశం స మన్వయ కమిటీ సభ్యులు మరియు నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావుతో కలిసి మాజీ శాసనసభ్యురాల తంగిరాల సౌమ్య పాల్గొన్నారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేది తెలు గుదే శం ప్రభుత్వమే రాష్ట్ర ప్రజానీకం ఈ అన్యాయ ,అరా చక పాలనతో విసిగిపోయి ఉన్నారన్నారుబూత్ కన్వీ నర్లు,యూనిట్ ఇన్చార్జులు మరియు క్లస్టర్ ఇన్చార్జి లు నూతనముగా వచ్చిన ఓటర్ లిస్టును నిశిదము గా పరిశీలన చేయాలన్నారుకష్టకాలంలో జండా పట్టు కొని నిలబడిన ప్రతి ఒక్క కార్యకర్త పార్టీకి నిజమైన హీరోఅన్నారుప్రతి ఒక్క పసుపు సైనికుడు నేటి నుం చే ఈ సైకో పాలనకు చరమగీతం పాడేలా రూప కల్ప న చేపడుదామని పిలుపునిచ్చారు.



ఆంధ్రప్రదేశ్ గవర్నర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా ఐఏఎస్ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి

## మాజీ మంత్రి పరిటాల రవి వర్ధంతి వేడుకలు



జగ్గయ్యపేట జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి: మాజీ మంత్రి పరిటాల రవి 18 వ వర్ధంతి వేడుకలు పట్టణ పరిధిలోని అన్న క్యాంటీన్ వద్ద ఘనంగా జరిపారు ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య శ్రీరామ్ చిన్నబాబు తదితరులు హాజరైనా రుఈ కార్యక్రమంలో భాగంగా పరిటాల రవి చిత్రప టానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట న రసింహారావు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృ ష్ణ, గొట్టే నాగరాజు, పద్మనాభం కుటుంబరావు, గుంజ నరసయ్య, చిరుమామిళ్ల సంధ్య, మారేపల్లి శౌరి, గె ల్లా శ్రీనివాస్, రాయల కుటుంబరావు తదితరులు పా ల్గొన్నారు

## చదువుతో క్రీడా పోత్సాహం నలంద...: డీఈఓ హరిబాబు





కావలి జనవరి 24 (ప్రజాపాలన).. నలంద స్కూల్ యాజమాన్యం జనవరి 26 న జరుగు రిపబ్లిక్ డే సందర్భంగా ముందస్తు క్రీడలు నలంద బ్రాంచ్ ఎలకేజీ టూ ఇంటర్ వరకు ఉన్నా విద్యార్థి విద్యార్థినీ లకు పిల్లలు కు చదువు తో పాటు క్రీడా రంగం లో కూడా ప్రత్యేక స్థానం ఉండాలని క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధికారి డీఈవో ఎమ్ హరిబాబు , ఎమ్ఈఓ శ్రీధర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో శ్రీధర్ మాట్లాడుతూ నలంద స్కూల్ యాజమాన్యం కావలి లో చదువు తో పాటు క్రీడాకారులు ను తయారు చేయడం పిల్లలు పై ప్రత్యేక శ్రద్ధ వహించడం నలంద స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల కు పలు సూచనలు సలహాలు సూచించారు. క్రీడా లో పాల్గొనడం , శరీరం లో అలసట, బద్దకం, మానసిక ఒత్తిడి, శారీరక దృఢత్వం, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆరోగ్యం గా ఉంటారని విద్యార్థులు కు పిలుపునిచ్చారు. నలంద స్కూల్ నుండి క్రీడాకారులు తయారు కావాలని మంచి పేరు ప్రఖ్యాతలు నలంద స్కూల్ యాజన్యానికి గుర్తిపు తీసుకురావాలని వివరించారు.క్రీడా , చదువు లో నలంద స్కూల్ కి విద్యార్థులు జిల్లాలో మంచి పేరు సంపడిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. విద్యార్థులు పై చదువు తో పాటు క్రీడా సమయాన్ని కేటాయిస్తున్న నలంద స్కూల్ చైర్మన్ మజుహార్ , కాలేజీ లెక్చరర్ లకు స్కూల్ టీచర్లు, సిబ్బంది కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మెంబర్ వర్మ, నలంద కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ జిలానీల,స్కూల్ ప్రిన్సిపాల్ కె నాగ జోస్న, టాలెంట్ ప్రిన్సిపాల్,మెహర్తజ్, పిఈటి ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## అమలాపురం లో సదరం సర్టిఫికెట్స్ కోసం వికలాంగులు పడిగాపులు..

# తక్షణమే సూపరిండెంట్ పై చర్యలు తీసుకోవాలి: సిపిఎం పార్టీ

అమలాపురం జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి :అమలాపురం ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ నాయకుడు కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఏరియా ఆసుపత్రిలో సదరం సర్టిఫికెట్ల కోసం గంటల తరబడి రోజుల తరబడి పడిగాపులు పడుతున్న వికలాంగులు. పట్టించుకోని వైద్య శాఖ అధికారులు అంటూ ప్రజాసంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమలాపురం నియోజకవర్గం అమలాపురం లోఈరోజు రేపు అంటూ అనేక సార్లు తిప్పుతున్నారని సర్టిఫికెట్ మాత్రం ఇవ్వడం లేదని సదరం సర్టిఫికెట్ బాధితులు వాపోతున్నారు.



అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రి నకు సదరం సర్టిఫికెట్ కోసం తరచూ వస్తూ పోతూ ఉంటున్నారు ఈ కోవలోని ఈరోజు మంగళవారం సదరం సర్టిఫికెట్ కోసం అనేకమంది వికలాంగులు వృద్ధులు ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వేసి చూసి ఆహారము లేక సమస్యల్ని పడిపోయే పరిస్థితి నెలకొన్నది.పై పరిస్థితి పై ఈరోజు పరిశీలించేందుకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు సామాజిక కార్యకర్త పశ్చిమాల బీబ్జి ఏరియా అమలాపురం ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. సదరం సర్టిఫికెట్ ఇస్తే పెన్షన్ వస్తదని జిల్లాలోని సుధీర ప్రాంతాల నుండి అనేకమంది వికలాంగులు ఏరియా ఆసుపత్రి వద్దకు పడిగాపులు కాస్తున్నారని వారి పరిశీలనలో తేలిందని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యశాఖ అధికారులపై చర్యలు తీసుకుని వికలాంగులందరికీ సకాలంలో సదరం సర్టిఫికెట్లు ఇప్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమలాపురం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ గాని ఈరోజు కంటికి సంబంధించినటువంటి డాక్టర్ గాని అందుబాటులో లేరని ఉదయం 9 గంటల నుంచి పడుగాపులు కాస్తున్న వికలాంగుల్ని ఎవర్ను పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సదరం సర్టిఫికెట్ల కోసం అమలాపురం ఏరియా ఆసుపత్రి నుండి కాకినాడ జనరల్ హాస్పిటల్ కి పంపిస్తూ ఏవేవో సర్టిఫికెట్ల కోసంతిప్పుతున్నారని వారు ఆరోపించారు. అక్కడికి వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చినప్పటికీ ఏరియా ఆసుపత్రిలో సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయడం కోసం అనేక సార్లు తిప్పుతూ డబ్బులు కూడా డిమాండ్ చేస్తున్నారని వికలాంగులు వాపోయారు.తక్షణం సదరం సర్టిఫికెట్ లో జరుగుతున్నటువంటి అవినీతి వికలాంగులను నిర్లక్ష్యంగా పదేపదే హాస్పిటల్ చుట్టూ తిప్పుతున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇదే విషయమై డిఎం అండ్ హెచ్ ఓ ఆసుపత్రి సూపరిండెంట్ డి సి హెచ్ ఓ లకు ఫోన్ చేసి విషయం చెబుదామన్నా ఎవరు ఫోన్ తీయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా కలెక్టర్ గారు పై విషయమై దృష్టి చారించి వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆర్టీవో అశోక్ ప్రతాప్ రావు అధ్వర్యంలో రహదారి భద్రతవారోత్సవాలు ముగింపు సభ

అమలాపురం జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి.: మంగళవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం అమలాపురం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ లో రహదారి భద్రతవారోత్సవాలు ముగింపు సభ ఆర్టీవో అశోక్ ప్రతాప్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సురక్షితమైన ప్రయాణం కోసం రహదారి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలన్నారు . చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోయే అవకాశం ప్రమాదం ఉందని తెలిపారు. కుటుంబంలో సంపాదనపరుడైన వ్యక్తి మరణిస్తే అతనిపై ఆధారపడిన కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. సురక్షితమైన ప్రయాణం కోసం ప్రజల్లో చైతన్యం పెరగాల్సి ఉందన్నారు. హెల్మెట్ పెట్టుకోవడం, ట్రాఫిక్ నియమాలు, ఆచరించాలన్నారు అవగాహన కార్య క్రమాలపై అవగాహన పెంపొందించుకొని. ప్రతి ఒక్కరూ సురక్షితమైన ప్రయాణం చేయాలని కోరుకోవా లన్నారు. హెల్మెట్ పెట్టుకోవడం వల్ల ప్రయోజనాలు, రహదారిపై రవాణా భద్రతా



నియమాలు పాటించడం పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా ప్రమాదాలను తగ్గించి, మరణాల సంఖ్య తగ్గించడమే లక్ష్యమన్నారు. సీట్ బెల్ట్ గురించి,ఆటో ఓవర్ లోడింగ్ గురించి,వాహనాలు ఓవర్ స్పీడ్ గురించి తగు సూచనలు తెలియజేస్తూ వాహనదారులు మద్యం సేవించి, మరియు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని తెలియజేసి వివిధ అంశాలపై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు , ప్రమాదాల నివారణకు అందరూ రోడ్డు నిబంధనలు నియమాలతో పాటుగా సంయమనం పాటించాలన్నారు. గత ఏడాది 528 ప్రమాదాలు జరగ్గా 208 మరణాలు సంభవించాయని తెలిపారు. అధిక వేగం, ఓవర్ టేకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తది తరాలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయన్నారు రహదారి భద్రతపై ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరముందనా న్నరు. జిల్లా ఎస్పీ సిహెచ్ సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ఈ ఏడాది జనవరి 18-24వ తేదీ వరకు 34వ రహదారి భద్రతా వారోత్సవాలను నిర్వహించామన్నారు రవాణా, ట్రాఫిక్, పోలీస్, విద్య శాఖలు సంయుక్తంగా పాఠశాలలు, కళాశా లల్లో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హెల్మెట్ ధరించడంపై ప్రధానంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందుకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు తదితర విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి రహదారి ప్రమాదాన్నీ క్షుణ్ణంగా విశ్లేషించి, కారణాలు తెలుసుకోవాలని. ఇందుకు ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ యాప్లో వివిధ శాఖలు నమోదు చేసిన వివరాలను సంయుక్త తనిఖీ బృందాలు వినియోగించుకోవాలన్నారు మానవ తప్పిదాలు వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాటిని విశ్లేషించడం కష్టంతో కూడుకున్న పని అన్నారు ముఖ్యంగా యువత ట్రాస్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ప్రతి ఒక్కరు భద్రతా అంశాల పట్ల అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. కొన్ని సందర్భాలలో అమాయకులు ప్రమాదాలలో బలి అయిపోతారని అటువంటి సంఘ టనలకు తావు లేకుండా వ్యవహరిం చాలన్నారు ముఖ్యంగా సమాజంలో రహదారి భద్రత అంశాల పట్ల అవగాహన తిరిగి ఆచరించినప్పుడే మరణాల రేటు తగ్గుతుందని తెలిపారు. ఆర్టీవో అశోక్ ప్రతాప్ రావు మాట్లాడుతూ మానవ తప్పిదాలు రోడ్ల స్థితిగతులు వాహన కండిషన్ వాతావరణ పరిస్థితులు, మెంటల్ కండిషన్ మద్యం సేవించి వాహనం నడపడంవల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన వెల్లడించారు వాహనాలు నడిపే వారికి గౌరవభావం పాజిటివ్ దృక్పథం సంయమనం కూడా అవసరమని ఆయన స్పష్టం చేశారు. చివరిగా వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి నాయుడు,ఆటో యూనియన్ అధ్యక్షుడు సత్తిరాజు, ఆర్టీసీ డిఎం సత్యనారాయణమూర్తి, డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి,ఆర్ అండ్ బి ఎస్ ఈ బి రాము, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆటో డ్రైవర్లు,వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్..: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జయంతి వేడుకలు కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంలోనే స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస గురువులను స్ఫూర్తి నింపుకున్న వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి ఎదురొడ్డిన వ్యక్తి చంద్రబోస్ ఏకంగా సైన్యాన్ని ఏర్పాటు చేసి, స్వాతంత్ర సంగ్రామంలో కదం తొక్కిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్. ఈయన పేరు వింటేనే, ఈయన పేరు చెబితేనే, బ్రిటిష్ వారి గుండెల్లో భయం పుట్టేదని,సుభాష్ చంద్రబోస్ ఒక వామపక్ష వాదిఅని ఈయన భావజాలానికి, భావజాలానికి చాలా దగ్గరగా ఉండేదన్నారు. అదేవిధంగా దేశ స్వాతంత్రం కోసం అనేకమంది, పోరాటాలు చేసి, ప్రాణాలు సైతం త్యాగం చేసి ఉన్నారని , ప్రాణ త్యాగాల ఫలితమే, ఈనాటి స్వాతంత్ర ఫలాలు. ఆనాడు భారత దేశ స్వాతంత్రం కోసం జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, అబ్దుల్ కలాం ఆజాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాల్ బహుదూర్ శాస్త్రి, బాబాసాహెబ్ అంబేద్కర్, ఇందిరా గాంధీ మరెందరో ఈ దేశం కోసం, స్వాతంత్రం కోసం పోరాటాలు చేశారన్నారు. వారి త్యాగ ఫలితమే ఈనాటి 140 కోట్ల మంది భారతీయులు స్వాతంత్ర ఫలాలు అనుభవిస్తూ, స్వేచ్ఛగా, బ్రతుకుతున్నామని. భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటాలు చేసిన, త్యాగాలు చేసిన, ఆ మహనీయుల్ని, గుర్తుంచుకోవాలని, గౌరవించుకోవాలని, వారి చరిత్రను, నేటి యువత, విద్యార్థులు, తెలుసుకొని, వారి చిన్న స్ఫూర్తి తోటి, ఈ దేశ సమైక్యతకు, సమగ్రతకు, పాటుపడాలని, ఈ దేశ అభివృద్ధికి, కృషి చేయాలన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ సైదా, ఆదినారాయణ, నాగరాజు, వెంకటేశ్వర్లు, షేక్ వలి. తదితరులు పాల్గొన్నారు.

# డొంక పోరంబోకు స్థలం ఎలాంటి ఆక్రమణలకు గురి కాలేదు


**స్పందనలో వచ్చిన అర్జీ పై విచారించిన తహసిల్దార్**
**పొలం బాటకు రానివ్వకుండా ఎవరు అడ్డగించలేదు**

కారంపూడి... ప్రజాపాలన... ప్రతినిధి: వివాదాస్పదంగా మారిన డొంక పోరంబోకు స్థలం ఎలాంటి ఆక్రమణకి గురి కాలేదని తాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు మంగళవారం మండల కేంద్రమైన కారంపూడి లోని 393 సర్వే నంబర్ లోని 1.95 సెంట్లు పోరంబోకు స్థలాన్ని పరిశీలించారు కారంపుడి కి చెందిన ముత్యాలంపాటి మల్లికార్జునరావు పద్మ



స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం వద్ద పురుగుల మందు డబ్బాతో పొలానికి వెళ్లే బాట ఆక్రమణకు గురైందని పొలాలకు రానివ్వకుండా అడ్డుకుంటున్నారని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ కు ఫిర్యాదు చేశారు స్పందించిన ఆయన విచారించి నివేదిక పంపాలని తాసిల్దారును ఆదేశించారు కలెక్టర్ ఆదేశాల మేరకు డొంక పోరంబోకు స్థలాన్ని పరిశీలించారు పొలాలకు వెళ్లే బాటను పరిశీలించి ఎవరు రానివ్వడం లేదని బాధితులు మల్లికార్జునరావు పద్మాలను అడిగారు పొలాలకు వెళ్లే బాట ఆక్రమణకు గురి కాలేదు కదా అని అడిగారు భవిష్యత్తులో పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలు చేపడతారని అందుకే ఇబ్బందికరంగా ఉంటుందని ఫిర్యాదు చేసామన్నారు విద్యుత్ స్తంభాలు అడ్డుగా ఉన్నాయని బాధితులు తెలిపారు రెవిన్యూ పరంగా డొంక పోరంబోకు స్థలం ఆక్రమణకు గురికాకుండా చూస్తామని పొలాలకు బాట ఎవరు ఆక్రమించారని ఆయన తెలిపారు పొలాలకు వెళ్లే బాటను ఎవరు ఆక్రమించలేదని రైతు ముత్యాలంపాటి కోటేశ్వరరావు విలేకరులకు తెలిపారు తనకు 7 ఎకరాల భూమి సాగులో ఉందని డొంక పోరంబోకు బాట ద్వారానే పొలాలకు వెళ్తున్నామని తెలిపారు పొలాలకు రానివ్వకుండా ఎవరు అడ్డగించలేదని రైతు కోటేశ్వరరావు తెలిపారు. తాసిల్దార్ శ్రీనివాసరావు స్పందనలో వచ్చిన అర్జీ పై డొంక పోరంబోకు స్థలాన్ని పరిశీలించినట్లు తాసిల్దార్ జి శ్రీనివాసరావు తెలిపారు ఫిర్యాదు దారులతో పొలాల బాటను పరిశీలించామని పొలాలకు రానివ్వకుండా ఎవరు అడ్డుకించలేదని తెలిపారు విద్యుత్ స్తంభాలు తీగలు ఉన్నాయని వాటిని విద్యుత్ శాఖ అధికారులు తొలగించాలని తెలిపారు నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపుతున్నట్లు ఆయన తెలిపారు.

## వయోభారంతో దుగ్గిరాల చిన్నప్ప మృతి




నందిగామ జనవరి 25 ప్రజాపాలన ప్రతినిధి: వయో భారంతో రిటైర్ టీచర్ దుగ్గిరాల చిన్నప్ప మంగళ వారం ఉదయం తుది శ్వాస విడిచారు ఈయనకు ము గ్గురు కుమారులు ముగ్గురు కుమార్తెలు కలిగి ఉన్నా రు ఆయన నందిగామ ప్రాంతంలో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయునిగా ఎంతో మంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించారు ఈయన ప్రముఖ నాటక కళా కారులు హాస్య బ్రహ్మ ఉత్తమ ఉపాధ్యాయుని గ్రహీత పలు అంశాలపై బిరుదులు సత్కారాలు పొం దిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి సుపరిచితుడు. ఈయన మృతిపై స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ఎస్సీ ఎస్టీ బీసీ ఉపాధ్యా య సంఘాల నాయకులు పిల్లి జయరాజు కే వైదాసు పెసర మల్లి శేకర్ రావు కే జెడ్ ఎస్ కుమార్ తదితరు లు వారి సంతాపాన్ని ప్రకటించారు

## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్




పొన్నూరు జనవరి24( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంవైఎస్ఆర్సిపి నేత, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్ రాణి కుమారుడి వివాహం సందర్భంగా ఈనెల 27వ తేదీన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పొన్నూరు పర్యటన షెడ్యూల్ ఖరారు అయింది. ఈ నేపథ్యంలో హెలిప్యాడ్ నిమిత్తం పట్టణంలోని జడ్పీ పాఠశాల గ్రౌండ్, పరంధయ్య కళ్యాణ మండపాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ రెవెన్యూ, పోలీస్, డాక్టర్ రూత్ రాణి, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి రూట్ తతదితర భద్రత ఏర్పాట్లను పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు.

## 27వ తేదీ యువగళం కార్యక్రమానికి మద్దతుగా బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ




బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 24.తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ముఖ్య విజ్ఞప్తితెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మన యువనేత ఈ నెల 27వ తేదీ నుండి చేపట్టబోయ యువగళం కార్యక్రమానికి మద్దతుగా బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో రేపు అనగా 25-01-2023,బుధవారంఉదయం 8.30 గం.లకు కర్లపాలెం ఐలాండ్ సెంటర్ వద్ద నుండి చిల్ రోడ్డు మీదుగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు మహ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించి ఆ దారిలో గల ప్రధాన దేవాలయాలు, చర్చ్ లు, ప్రార్థన మందిరాలలో పాదయాత్ర విజయవంతం కావాలని ప్రార్థనలు నిర్వహిస్తారు.కావున ఈ పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొనాలి.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్లో మండల స్థాయి క్విజ్ పోటీలు



కారంపూడి...ప్రజాపాలన... ప్రతినిధి...పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కారంపూడి మండల స్థాయి క్వీజ్ పోటీలు నిర్వహణ స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండలం లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లకు క్విజ్ పోటీలను నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ పోటీల్లో దాదాపుగా తొంభై మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు మండల స్థాయిలో ప్రథమ బహుమతి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారంపూడి,ద్వితీయ బహుమతి జెడ్.పి .హెచ్.ఎస్. ఒప్పిచర్ల,తృతీయ బహుమతి ఎ. పి.మోడల్ స్కూల్ కారంపూడి లు సాధించాయి.విజయం సాధించిన విద్యార్థుల కు మొదటి బహుమతి 1500 రూపాయలు, రెండవ బహుమతి 1000 రూపాయలు, మూడవ బహుమతి 500 ల రూపాయల తో పాటు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ కన్సోలేషన్ ప్రైజ్ లు ఇవ్వడం జరుగుతుందని, విజేతలకు జనవరి 26 న రిపబ్లిక్ డే రోజు పెద్దలు ,అధికారుల సమక్షంలో బహుమతులు అందజేస్తామని ఉపాధ్యాయులు తెలియజేశారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని,ఉపాద్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెల్లదేవరపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే రక్షణనిధి



విస్సన్నపేట, ప్రజాపాలన ప్రతినిధి విస్సన్నపేట మండల తెల్లదేవరపల్లి గ్రామంలో 119 రోజున తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేము అధికారంలో వచ్చిన తరువాత కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు. 4 రోజుల పాటు ఈ గ్రామంలో పర్యటించి ఉన్న సమస్యలను తెలుసుకున్నానని, వాటిని పరిష్కరించటతో పాటు గ్రామాభివృద్ధి పనులు చేయటానికి శ్రాయశక్తులు కృషి చేస్తానని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందిరికీ అందిస్తున్నామని అన్నారు. గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి మరియు స్కూళ్ళను 'నాడు-నేడు' ద్వారా వసతులు మెరుగుపర్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎం.పి.పి పిల్లి మేరీ వనజాక్షి, కె.డి.సి.సి బ్యాంక్ డైరక్టర్ భూక్యా రాణి, వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు నాగాచారి, ఎం.పి.టి.సి చాట్ల మణి, ఎం.పి.డి.వో ఎస్.వెంకటరమణ, పలు శాఖల అధికారులు, వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు 4 వేల మందిచే 73 సార్లు జనగణమన గీతాలాపన



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జనవరి 24 :విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన జనగణమనను జాతీయ గీతంగా భారత రాజ్యాంగ సభ ఆమోదించి జనవరి 24కు 73 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ నిర్వహిస్తున్న జయహో జనగణమన వారోత్సవాలలో భాగంగా మొదటిరోజు చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4000 విద్యార్థులతో 73 సార్లు జనగణమన గీతాలాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యంగా తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. 2012కి జనగణమనను మొదటిసారి ఆలపించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా సన్, ఆంధ్రా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా పది వేల మంది విద్యార్థులతో శతవసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. రాజబాబు మాట్లాడుతూ విద్యార్థులు జనగణమన గీతాలాపన చేయడం ద్వారా దేశభక్తి పెరుగుతుందని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంలో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎ.జయప్రద, ఫిజికల్ డైరెక్టర్లు రాము, కె.శ్రీనివాస్,పి.దేవుడు బాబు, జి. ప్రకాష్, స్కూల్ కమిటీ మెంబర్ పి. సూరిబాబు, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ క్రియాశీలక సభ్యులు కసిరెడ్డి రమేష్, కాకర సురేష్, ఆర్.ఎస్.ఎ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బాలు పాత్రో, చిన్ని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థి దశనుండే అవగాహన కలిగి ఉండాలి: ఎ.శ్యామ్ ప్రసాద్ పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్



పల్నాడు జిల్లా నరసరావుపేట జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి): జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు ముగింపు సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రంలోని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ విద్యార్థులకు "స్వచ్ఛత పక్వడా" అనే నినాదంతో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల కు నిర్వహించిన "వ్యాస రచన-చిత్ర లేఖనం"పోటీల్లో విజేతలైనవారికి పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ చేతులు మీదుగా బహుమతులు ప్రదానం జరిగింది అని రోడ్డు సేఫ్టీ యన్. జి.ఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అత్యంత విషాదకరమైన సంఘటనలు అని, రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ద్వారానే రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసేందుకు అవకాశం ఉందని,రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ మారియూ రీసెర్చ్ సెంటర్ మనజిల్లా కి అవసరం ఉంది అని పేర్కొంటూ, విద్యార్థులు వ్యాసరచన, చితలేఖనములో మంచి ప్రతిభ కనబరిచారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు సేఫ్టీ యన్. జి ఓ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. కె. దుర్గ పద్మజ మాట్లాడుతూ మా యన్. జి ఓ రోడ్డు ప్రమాదాలు జరిగిన తదుపరి తీసుకునే చర్యలు గురించి కాకుండా, జరగకుండా ఉండేందుకు రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ పై నే దృష్టి పెట్టింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్. జి.ఓ సభ్యులు కోటేశ్వరరావు బంగారయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తారకరామారావు శత జయంతి సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో 86వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 24.స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 86వ రోజు బాపట్ల కి చెందిన తాడిబోయిన సూరయ్య,సింగమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు 320 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాపట్ల జిల్లా లో 74 గణతంత్ర దినోత్సవ వేడుకలను పోలీస్ కవాతు రిహార్సల్స్ ను తిలకించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్



బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 24 మంగళవారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల కొరకు పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించినారు అడ్మిన్ ఆర్.ఐ మన్మదరావు పెరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు పెరేడ్ కమాండర్ అతిథికి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, అతిధి పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దక చేరుకొనగా, అనంతరం అతిధిగారి ప్రసంగం ముగిసిన అనంతరం ద్వితీయ పరేడ్ కమాండర్ పరేడ్ మార్చింగ్ నిర్వహించినారు ఆద్యంతం సాగిన ఈ కవాతు రిహార్సల్స్ లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది, ఎన్.సి.సి విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉందని, ది.26.01.2023 తేది గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించు కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకొని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా చేసుకుంటూ, 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , ఏ.ఆర్-డి.ఎస్.పి ఎం.డి.హెచ్ ప్రేమ్ కుమార్ , బాపట్ల డి.ఎస్.పి ఏ.శ్రీనివాసరావు , అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మధ రావు , వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్ ఎస్.బి ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్ , బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య , బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల రెడ్డి , ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్నూరులో జాతీయ బాలిక దినోత్సవం



పొన్నూరు జనవరి 24(ప్రజా పాలన ప్రతినిధి) :జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పొన్నూరు పట్టణంలోని ఏ ఎస్ ఎం బాలికల పాఠశాలలో పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు పద్మజ, శేషమ్మ, లక్ష్మి పద్మావతి పాల్గొని విద్యార్థులకు జాతీయ బాలిక దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. బాల్యవివాహాలు, అక్రమ రవాణా, దిశ యాప్, పౌష్టికాహారం, సామాజిక నడవడిక, విద్య నైపుణ్యం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ ప్రదర్శన గావించి వివిధ పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం జ్యోతిర్మయి అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 9వ వార్డులో 2వ రోజు వైసీపీ ప్రభంజనం...



పల్నాడు జిల్లా నరసరావుపేట జనవరి 24 (, ప్రజా పాలన ప్రతినిధి): పార్టీలకతీతంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే గోపిటి శ్రీనివాస్ రెడ్డికి హారతులు పడుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు సోమవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం భాగంగా రెండో రోజు 9 వ వార్డులో వార్డు ప్రజలు కుల మత వర్గ వర్ణాలకు అతీతంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు.ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం సాయంత్రం పట్టణంలోని 9వ వార్డులో 2వ రోజు పర్యటించారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డు కు విచ్చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి గారికి వార్డు వాసులు ఘన స్వాగతం పలికారు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.ఇంటింటికి వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.అభిమాన నేతపై ప్రజలు పూల వర్షం కురిపించి..మంగళ హారతులతో తమ ప్రేమను తెలియజేశారు.మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన మేలును ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు మా ఓటు మికే మీరే మా రథ సారథి అంటున్న మహిళ అభిమానులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 9వ వార్డులో గత ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు గత మూడు సంవత్సరాలుగా మూడు కోట్ల 32 లక్షలతో సిసి రోడ్లు సైడ్ కాలు నిర్మాణం చేపట్టామని తెలిపారు వార్డులో మంచినీటి సమస్య లేకుండా చేస్తున్నామని అన్నారు. ప్రతి జరపలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు శివారు కాలనీ కావటంతో గత ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చకుండా ఇబ్బందులు గురిచేసిందని వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిసి రోడ్లు సైడు కాలంలో మంచి నీటి సమస్య లేకుండా చేశామని అన్నారు. వాలంటరీ వ్యవస్థ సచివాలయ వ్యవస్థ చాలా చక్కగా పనిచేసింది అని అన్నారు. కరోనా సమయములో కూడా ఎక్కడ సంక్షేమ పథకాలు ఆగకుండా వైయస్ జగన్ ప్రభుత్వం పేదలకు ఏ కష్టం లేకుండా చేసిందని అన్నారు. చంద్రబాబు మాట్లాడే విధానం కరెక్ట్ ఆయన పద్ధతి కాదని లోకేష్ పాదయాత్ర సరియైన అనుమతులు తీసుకొని పాదయాత్ర చేసుకోవాలని అన్నారు. ఇటీవల చంద్రబాబు సభలో కందుకూరులో 8 మంది గుంటూరులో ముగ్గురు చనిపోయారని ఎలాంటి ప్రాణహాన్ని లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే జీవోను తీసుకొచ్చామని అన్నారు. చంద్రబాబు మాటలు ప్రజలు నమ్మరని 2024 మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గుడివాడలో జిల్లా పంచాయతీ అధికారి సమావేశం



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిది :పట్టణంలోని ఎన్. జి ఓ హోమ్ లో గుడివాడ, ఉయ్యూరు డివిజన్లకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్. ఈ సమావేశంలో గుడివాడ, గన్నవరం, బాపులపాడు, నందివాడ, ఉయ్యూరు, పామర్రు మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.వివిధ పంచాయతీలలో వసూలు అవుతున్న నీటి పన్ను, ఇంటి పన్ను, శానిటేషన్ పన్ను, పంచాయతీలో నిర్మించిన చెత్తశుద్ధి కర్మాగార కేంద్రాలను పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు.రెండు డివిజన్ ల నుండి సుమారు 120 మంది పంచాయతీ కార్యదర్శులు, గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారిణి సంపత్ కుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## అభివృద్ధి ప్రదాత డాక్టర్ వైయస్సార్



నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు నియోజకవర్గం పరిధిలోని ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామం బీసీ ఏరియాలో స్వర్గీయం, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు పిఎసిఎస్ అధ్యక్షులు ఈలప్రోలు వెంకటసుబ్బయ్య మంగళవారం నాడు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి ప్రారంభించిన మహానేత డాక్టర్ వైయస్సార్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రజలందరిలో సంకల్పం కలిగినట్లు చెప్పారు. నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు చేతుల మీదుగా వేలాదిమంది ప్రజల సమక్షంలో మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పరితపించి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అన్వేషిస్తున్న సందర్భంలో ఆకాశంలో ధ్రువ తారగా ఎదిగి ప్రజల హృదయాలలో దేవునిగా నిలిచిన మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తరతరాలకు ఆదర్శనీయులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందూరు భాస్కర ప్రసాద్, గ్రామ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు ఆరేపల్లి రామకృష్ణ, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పెనుముచ్చు రాంబాబు, యాదవ సంఘం ప్రెసిడెంట్ తేళ్ళ గంగాధర్ రావు, పాలకేంద్రం ప్రెసిడెంట్ పెద్ది ప్రతాప్, కందుల శ్రీనివాసరావు, గ్రామ సచివాలయ కన్వీనర్లు వీరంకి రాఘవయ్య, కొలుసు కృష్ణ, ముల్లంగి రవి, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## వేగం వద్దు... సురక్షిత ప్రయాణం ముద్దు



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి:ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశానుసారం జాతీయ 34వ రోడ్డు భద్రత వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నూజివీడు పట్టణ పరిధిలోని బిఐఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణములో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా నూజివీడు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, రూరల్ సీఐ రాజులపాటి అంకబాబు, రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ రాధాకృష్ణారెడ్డి, ప్రాంతీయ రవాణా అధికారి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన పెంపొందాలన్నారు. రోడ్డు దాటే సందర్భంలో జాగ్రత్త వహించాలని సూచించారు. చిన్నారులను బస్సులలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని డ్రైవర్లకు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపటం, సెల్ఫోన్ డ్రైవింగ్, బైక్ పై ట్రిపుల్ రైడింగ్, నియంత్రణ లేని వేగం, హెల్మెట్ లేని బైక్ రైడింగ్ ప్రాణాంతకమని సోదాహరణంగా వివరించారు. ప్రమాదాన్ని ముందుగా ఊహించి ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేయడం ఎంతో అవసరమన్నారు. రోడ్డుపై ఒక్క క్షణం నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలకు హేతువుగా మారుతుందని హెచ్చరించారు. రోడ్డుపై డ్రైవింగ్ లో ఒక్కసారి ప్రమాదం సంభవిస్తే మనతోపాటు మనల్ని నమ్ముకున్న కుటుంబ సభ్యులు, రోడ్డుపై ప్రయాణించే ఇతరులు చెప్పలేని నష్టాలను చవి చూడవలసి వస్తోందని హెచ్చరించారు. ఏమరపాటు తనం ఏమాత్రం పనికిరాదని హితవు పలికారు. వాహనము నడిపే సందర్భంలో వేరే ఆలోచనలు కూడదని, రోడ్డుపైన డ్రైవింగ్ పైన మాత్రమే దృష్టి పెట్టాలని తెలిపారు. విద్యార్థులు లేవనెత్తిన పలు అంశాలను, సంశయాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్ట పడి చదివితే జీవితం సంతోష భరితం

### జాతీయ బాలికా దినోత్సవంలో టీకే విశ్వేశ్వర రెడ్డి



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి:కష్టపడి చదివితే భవిష్యత్తు జీవితం సంతోషభరితం అవుతుందని రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్టి.కె.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం స్థానిక జాంపేటలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్ లో విద్యార్థినులకు నోటు పుస్తకాలు, బిస్కెట్ ప్యాకెట్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంతో దూర దృష్టితో విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం మంచి ఫలితాలు ఇస్తోందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది విద్యార్థినులు ఉన్నత విద్యలో రాణించి, మంచి ఉద్యోగాలు సాధిస్తున్నారని చెప్పారు. ఈ అవకాశం ద్వారా శ్రద్ధగా చదివి,బాలికలు వృద్ధిలోకి రావాలని, తద్వారా తమ కుటుంబానికి ఆసరాగా నిలవాలనిసూచించారు. నేడు బాలికలు చక్కని ప్రతిభతో విద్యలో రాణిస్తున్నారని ఆయన ప్రశంసించారు. .ఈ కార్యక్రమంలో రాజమహేంద్రి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య,హాస్టల్ వార్డెన్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# సినిమాస్కోప్

## ఆ మాస్టర్స్ తో బిగ్ మహేష్ యాక్షన్ ఎపిసోడ్



సూపర్ స్టార్ మహేష్ బాబు స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న ఎస్ఎస్ఎంబీ 28 సినిమా గురించి అందరికీ తెలిసిందే. హారిక అండ్ హాసిని క్రిషేషన్స్ బ్యానర్ పై రాధాకృష్ణ అలియాస్ చినబాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా గతేడాదిలోనే స్టార్ అయింది. ఓ షెడ్యూల్ కు సంబంధించిన చిత్రీకరణ పూర్తవగా.. సెకండ్ షెడ్యూల్ కూడా ప్రారంభం అయింది. అయితే మహేశ్ బాబు వ్యక్తిగత కారణాల వల్ల సెకండ్ షెడ్యూల్ షూటింగ్ కి కొంత గ్యాప్ వచ్చింది. జనవరి 18వ తేదీన ఈ సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్ ను ప్రారంబించారు. ఈ సినిమాలో పూజా హెగ్డేతో పాటు శ్రీలీల కూడా హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇందులో వీరు ఇద్దరికీ సమాన ప్రాధాన్యత ఉందని ఇటీవలే డైరెక్టర్ కూడా తెలిపారు. మహేష్ బాబు హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 11వ తేదీన రిలీజ్ చేసేందుకు నిర్మాతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇతర పనులను చకచకా పూర్తి చేసుకునే పనిలో పడ్డారు. ఈ సినిమాలో భారీ యాక్షన్ ఫైట్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు కొరియా గ్రాఫ్ చేస్తున్న ఫైట్ సీన్స్ వచ్చే నెల మొదటి వారంతో పూర్తి కాబోతున్నట్లు సమాచారం.

## పిల్లలతో చిల్ అవుతున్న సింగర్ సునీత..!



సింగర్ సునీత.. ఈ పేరు వినగానే మనకు ఆమె తీయటి గొంతుతో పాటు ఆమె అందమైన మెహం మదిలో నిలుస్తుంది. 44 ఏళ్ల వయసులోనూ చాలా అందంగా కనిపిస్తూ అందరినీ మెస్మరైజ్ చేస్తుంది. కేవలం గాయనిగానే కాకుండా డబ్బింగ్ ఆర్టిస్ట్ గా కూడా మంచి పేరు సంపాదించింది సునీత. 15 ఏళ్ల వయసులోనే గాయనిగా సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈమె... గులాబీ ఎగిరే పావురమా చిత్రాలతో మంచి పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత గాత్రదానం చేస్తూ.. దాదాపు 500 సినిమాలకు డబ్బింగ్ చెప్పింది. కెరియర్ పరంగా పాటలు డబ్బింగ్ తో దూసుకెళ్తున్న సునీత.. పర్సనల్ లైఫ్ లో చాలా కష్టాలు అనుభవించింది. సింగిల్ పేరెంట్ గా ఇద్దరు పిల్లలను పెంచి పెద్ద చేసింది. చాలా మెచ్యూర్డ్ గా ఆలోచించే ఆమె పిల్లలు ( ఆకాశ్ శ్రేయలు).. రెండేళ్ల క్రితం సునీతకు దగ్గరుండి పెళ్లి చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త అయిన మ్యాంగో మీడియా గ్రూప్ అధినేత రామ్ వీరపనేనినితో నిశ్చితార్థం చేసుకొని సునీత అందరికీ షాక్ ఇచ్చింది. ఆ తర్వాత పిల్లలు పెద్దల సమక్షంలో సంప్రదాయ పద్ధతిలో పెళ్లి చేసుకొని ప్రస్తుతం చాలా సంతోషంగా గడుపుతోంది. అయితే తనకు సంబంధించిన ప్రతీ విషయాన్ని సునీత.. సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. తన పెళ్లి విషయంతో పాటు వెకేషన్స్ కెరియర్ పిల్లలు.. ఇలా ప్రతీ విషయాన్ని ఫ్యాన్స్ తో పంచుకుంది. కానీ కొందరు.. రామ్ తో పెళ్లయ్యాక ఆమెని విపరీతంగా ట్రోల్ చేశారు. వాటిపై కూడా పద్ధతిగా స్పందిస్తూనే గట్టిగా వార్నింగ్ ఇచ్చింది సునీత. తాజాగా తన పిల్లలతో కలిసి ఉన్న ఫోటోల ను సునీత ఇన్ స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ముందు తాను కళ్లు మూసుకొని నవ్వుతూ నిల్చొని ఉండగా.. వెనకాల ఆకాశ్.. తన చెల్లి తల పట్టుకొని ఉన్నాడు. ఈ ఫొటోని చూస్తేనే వారు ఎంతగా ఎంజాయ్ చేస్తున్నారో తెలిసిపోతుంది. సునీతకు తన ఇద్దరు పిల్లలే బలం బలహీనత అని చాలా సార్లు చెప్పింది. వారు లేకుండా తన జీవితాన్ని అస్సలు ఊహించుకోలేనని వివరించింది. ఈ ఫొటోలు చూసిన నెటిజెన్లు క్యూట్ ఫ్యామిలీ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇలాగే పది కాలాల పాటు సంతోషంగా ఉండమంటూ మరికొంత మంది చెబుతున్నారు.

## హరీశ్ శంకర్ స్పీచ్ పై భిన్నాభిప్రాయాలు



టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది మోస్ట్ ట్యాలెంటెడ్ డైరెక్టర్ హరీశ్ శంకర్. కమర్షియల్ డైరెక్టర్గా మంచి పేరుంది. మొదటి సినిమా రవితేజతో షాక్ మూవీ తీశాడు. అందులో కథ రవితేజ నటన బాగుందని విమర్శకుల నుండి ప్రశంసలు దక్కినప్పటికీ ఆ సినిమా అంతగా ఆడలేదు. తర్వాత మళ్లీ రవితేజతోనే తీసిన మిరపకాయ్ తో బ్లాక్ బాస్టర్ హిట్ కొట్టాడు హరీశ్ శంకర్. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ తో తీసిన గబ్బర్ సింగ్ సూపర్ డూపర్ హిట్టుగా నిలిచింది. ఈ ఒక్క సినిమాతో హరీశ్ శంకర్ కు పెద్ద పేరు వచ్చింది. ఆ తర్వాత అల్లు అర్జున్ తో డీజే వరుణ్ తేజ్ తో గద్దల కొండ గణేష్ సినిమాలు తీసి మోస్తరు హిట్ కొట్టాడు. వరుణ్ తో సినిమా అప్పట్లో ఎప్పుడో 2019లో రిలీజైంది. అప్పటి నుండి హరీశ్ శంకర్ మూవీ ఏదీ పట్టాలెక్కలేదు. పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ అనే సినిమా తీస్తున్నాడు. కానీ అదింకా ప్రీ ప్రొడక్షన్ వద్దే ఉంది. ఈ మధ్యలో ఏ సినిమాలు లేక ప్రీ రిలీజ్ ఫంక్షన్లు సక్సెస్ మీట్లకు పర్మినెంట్ గెస్టుగా మారిపోయాడని నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. తాజాగా వీర సింహారెడ్డి సక్సెస్ మీట్ లోనూ హరీశ్ శంకర్ పాల్గొన్నాడు. అయితే ఈ ఈవెంట్స్ లో మాట్లాడుతూ హరీశ్ శంకర్ అవకాశాల కోసం రిక్వెస్టులు చేస్తున్నాడు. ఇప్పుడు తాజాగా వీరసింహారెడ్డి సక్సెస్ మీట్ లోనూ అదే సీన్ రిపీట్ చేశాడు హరీశ్ శంకర్. బాలకృష్ణ గురించి మాట్లాడుతూ.. తనకు అవకాశం వస్తే బాలయ్య బాబును డైరెక్ట్ చేయాలని ఉందని చెప్పాడు. ఇప్పుడు హరీశ్ శంకర్ చేసిన కామెంట్లపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.

## ప్రభాస్ హృతిక్ కాంబో.. ఇది మ్యాటర్!



టాలీవుడ్ లో కాని.. బాలీవుడ్ లో కాని అనేకమంది హీరోలు తమ స్థాయికి తగిన సినిమాలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నారు. కానీ బాలీవుడ్ లో ఆరడుగుల అందగాడు ఎవరబ్బా అనగానే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చే పేరు హృతిక్ రోషన్. అదే విధంగా తెలుగు విషయానికి వస్తే అందరికీ ముందుగా గుర్తొచ్చే పేరు ప్రభాస్. వీరిద్దరూ కలిసి ఒక సినిమా చేస్తే ఎలా ఉంటుంది. బొమ్మ బ్లాక్ బస్టర్. అవును వీరిద్దరి కాంబినేషన్లో ఒక సినిమా చేయడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఇటీవలే మైత్రి మూవీ మేకర్ సంస్థ ఒకపక్క వాల్తేరు వీరయ్య మరోపక్క వీరసింహారెడ్డి సినిమాలతో మంచి బ్లాక్ బస్టర్ ఫలితాలను అందుకుని భారీ వసూళ్ల రాబడుతోంది. ఇక మైత్రి మూవీ మేకర్ సంస్థ సిద్ధార్థ ఆనంద్ ని ప్రభాస్ తో ఒక సినిమా చేయమని కోరినట్లుగా తెలుస్తోంది. దానికి కూడా ఆయన అంగీకరించడంతో ఇప్పటికే అడ్వాన్స్ కూడా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. సిద్ధార్థ ఆనంద్ పఠాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. షారుక్ ఖాన్ దీపికా పడుకొనే జాన్ అబ్రహం వంటి వాళ్ళు కీలకపాత్రలో నటిస్తున్న ఈ సినిమా రేపు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కచ్చితంగా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ హిట్ సాధిస్తుందని అందరూ ఆశిస్తున్నారు. తర్వాత సిద్ధార్థ ఆనంద్ హృతిక్ రోషన్ తో ఫైటర్ అనే సినిమా చేస్తున్నాడు. వీరిద్దరి కాంబినేషన్లో ఇప్పటికే బ్యాంగ్ బ్యాంగ్ వార్ వంటి సినిమాలు చేయడంతో వారిద్దరి మధ్య మంచి రాపో ఉంది. ఇక హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న సినిమాలో ప్రభాస్ ను ఒక అతిథి పాత్ర కోసం తీసుకోవాలని వీరి భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దానికి ప్రభాస్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే ప్రచారం అయితే జరుగుతోంది. ఒకరకంగా ఇలాంటి ఇద్దరు స్టార్ హీరోలు ఒక సినిమాలో కనిపిస్తే ఆ సినిమా యొక్క బ్లాక్ బస్టర్ హిట్ కావడం ఖాయమని అంచనాలు వెలువడుతున్నాయి. మరి చూడాలి ఇది ఎంతవరకు నిజమవుతుందో అసలు ఈ ప్రచారం నిజమేనో కాదు.

## చిరు ఛాన్సిచ్చాడు.. బాబి అదరగొట్టాడు!



ఏ స్టార్ ని ఎలా చూపించాలో.. తనకు ఎలాంటి కథ సూటవుతుందో ఆ నాడిని కరెక్ట్ గా పట్టినప్పుడే ఏ డైరెక్టర్ అయినా సక్సెస్ ని సొంతం చేసుకుంటాడు. హీరో ఇచ్చిన ఛాన్స్ సక్రమంఆ సద్వినియోగం చేసుకుంటాడు. అలా కాకుండా క్యారెక్టర్ ని మాత్రమే కొత్తగా డిజైన్ చేసిన కథ విషయంలో నేలవిడిచి సాము చేస్తే అది మొదటికే మోసం అవుతుంది. ఇచ్చిన అవకాశం బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. మెగాస్టార్ చిరంజీవి విషయంలోనూ ఇదే జరిగింది. చిరుని పక్కా మాసీవ్ క్యారెక్ట్ లో చూపిస్తూ చేసిన సినిమాలు కొన్ని ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయాయి. చిరు మాస్ లుక్ డ్యాన్సింగ్ మూవ్ మెంట్స్ డిఫరెంట్ మేకోవర్ తో అదరగొట్టినా పెద్దగా ఫలితం లేకుండా పోయింది. ఇందుకు జస్ట్ ఎగ్జాంపుల్ గా నిలిచిన సినిమాలు ముఠామేస్త్రీ అందరివాడు. చిరుని చాలా ఏళ్ల తరువాత పక్కా మాసీవ్ క్యారెక్టర్ లో ఏ.కోదండరామిరెడ్డి రూపొందించిన ముఠామేస్త్రీ క్యారెక్టర్ పేలినా సినిమా అంతగా పేలని విషయం తెలిసిందే. ఆ తరువాత అదే తరహా మేకోవర్ ని నమ్ముకుని శ్రీను వైట్ల చేసిన మూవీ అందరివాడు ఈ మూవీలోని గోవిందు క్యారెక్టర్ లో చిరు చించేశాడు. మేకోవర్ డైలాగ్ డెలివరీ మ్యానెరిజమ్స్ .. సాంగ్స్ తో ఓ రేంజ్ లో రచ్చ చేశాడు. క్యారెక్టర్ హిట్ అయిందే కానీ చిరు ఊహించిన సక్సెస్ మాత్రం దక్కలేదు. దీంతో అందరి వాడు కాస్తా కొందరి వాడుగానే మిగిలిపోయాడు. మళ్లీ ఇన్నాళ్లకు ఆయా సినిమాల్లోని వింటేజ్ చిరుని గుర్తు చేస్తూ దర్శకుడు బాబి చేసిన మూవీ వాల్తేరు వీరయ్య. ఇందులో చిరు క్యారెక్టర్ ని డిజైన్ చేసిన తీరు ముఠా మేస్త్రీ అందరివాడు సినిమాలని గుర్తు చేసేలా వుంది. అయితే ఆ రెండు సినిమాల్లో మిస్సయిన అంశాలని మరింత బలంగా జోడించి దర్శకుడు బాబి వాల్తేరు వీరయ్యని రూపొందించడంతో సంక్రాంతి బరిలో నిలిచిన ఈ మూవీ సంక్రాంతి విజేతగా జేజేలు అందుకుంటోంది.

## ఉపేంద్ర పాన్ ఇండియా 'కబ్జా' రెడీ.. సాధ్యమేనా?




విలక్షణ నటుడు కన్నడ మెగా సూపర్ స్టార్ ఉపేంద్ర హీరోగా వస్తున్న మూవీ కబ్జా. కన్నడతో పాటు దక్షిణాది భాషల్లో చాలా మందికి ఉపేంద్ర సుపరిచితమే. ఇప్పటికీ ఎంతో మంది హీరోలు చేయడానికి భయపడే చాలా పాత్రలను ఉపేంద్ర ఆనాడే చేసేశాడు. అలా విలక్షణ నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నాడు. అయితే ఉపేంద్ర హీరోగా కనిపించి చాలా రోజులే అయింది. అతిథి పాత్రల్లో పలు సినిమాల్లో కనిపిస్తున్నప్పటికీ ఆయన నుండి ఫుల్ లెంత్ పాత్ర చేయక ఆయన అభిమానులు నిరాశతో ఉన్నారు. ఇప్పుడు పీరియాడిక్ మూవీ కబ్జాతో హీరోగా కనిపించనున్నాడు ఉపేంద్ర. ఎంటీబీ నాగరాజ్ సమర్పణలో శ్రీ సిద్దేశ్వర ఎంటర్ ప్రైజెస్ బ్యానర్ పై ఆర్. చంద్రు దర్శకత్వం వహిస్తున్న కబ్జా మూవీ రిలీజ్ డేట్ ను చిత్ర యూనిట్ తాజాగా ప్రకటించింది. కన్నడ సూపర్ స్టార్ పునీత్ రాజ్ కుమార్ జయంతి సందర్భంగా ఆరోజే ఉపేంద్ర సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని చిత్ర బృందం ప్రకటించింది. ఈ సినిమాలో పునీత్ రాజ్ కుమార్ అన్నయ్య శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే కిచ్చా సుదీప్ మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. కన్నడ హిందీ తమిళ్ తెలుగు మలయాళం భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. ఇప్పటికే విడుదల చేసిన కబ్జా టీజర్ ను ప్రేక్షకులను విశేషంగా అలరించింది. కబ్జా పీరియాడిక్ మూవీగా తెరకెక్కింది. 1947 నుండి 1984 టైమ్ లో సినిమా రన్ అవుతుంది. స్వాతంత్రంయ కోసం పోరాడిన యోధుడి కొడుకు మాఫియా డాన్ గా ఎలా మారాడు ఎందుకు ఆ దారిలోకి వెళ్లారు ఆ తర్వాత అతను ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడనేదే సినిమా కథ. ఉపేంద్ర సినిమాలు అంటేనే విలక్షణంగా ఉంటాయి. కథ కథనం కొత్తగా ఉంటుంది. హీరో క్యారెక్టరైజేషన్ డిఫరెంట్ గా ఉంటుంది. చాలా రోజుల తర్వాత ఉపేంద్ర మూవీ వస్తుండటంతో ఆయన అభిమానులతో పాటు సినీ ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగిపోయాయి. మరి ఉపేంద్ర కబ్జా ఎలా ఉండనుంది ఏ రేంజ్ లో కలెక్షన్లు వసూలు చేయనుందో తెలియాలంటే మార్చి 17 వరకు ఆగాల్సిందే.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS — వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING — సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com